నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శనివారం 7 ఫిబ్రవరి 2026 పేజీలు 8





## దశాబ్దాల రోడ్డు సమస్య నెరవేర్చిన ఎమ్మెల్యే ముత్తుముల

### శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ముత్తుముల, కలెక్టర్ రాజాబాబు

రాచర్ల, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా రాచర్ల మండలం గౌతవరం గ్రామానికి చెందిన ప్రజలు సరైన రోడ్డు మార్గం లేదని ఎన్నో ఏళ్ల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం మండల పార్టీ అధ్యక్షులు కటిక యోగానంద్, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చిన వెంటనే 73 లక్షలతో అనుమలపల్లె నుంచి గౌతవరం వరకు సిసి రోడ్డు మంజూరు చేసి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. మా గ్రామ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన సందర్భంగా మండల నాయకులు, పంచాయతీ, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ సన్మానించారు. కార్యక్రమంలో రాచర్ల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రూ అప్ కాదు.. ట్రూ డౌన్ చేశాం

**దేశంలోనే తొలిసారి ఏపీలో 13 పైసలు విద్యుత్ ఛార్జీల తగ్గింపు**

**ఎల్‌కోట నుంచి పెద్దఓబినేనిపల్లె వరకు రూ.5 కోట్లతో నిర్మించిన రహదారి ప్రారంభం**

**రూ.73 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**చింతలపల్లిలో 33/11 కెవి సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం**

**లో ఓల్టేజ్, అంతరాయాల పరిష్కారానికే సబ్‌స్టేషన్ల నిర్మాణం**

**గిద్దలూరు నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి విస్తృత పర్యటన**

సూర్యప్రతినిధి, మార్కాపురం

దేశంలో ఏ రాష్ట్రంలోనూ ట్రూ అప్ ఛార్జీలు తగ్గించిన ఉదాహరణ లేదని, అలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ట్రూ డౌన్ అమలు చేయడం గర్వకారణమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించకుండా, బయట నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారాన్ని నేరుగా ప్రజలపై మోపారని మంత్రి విమర్శలు గుప్పించారు. కసినపల్లిలో రూ.3.60 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం సందర్భంగా విద్యుత్ రంగంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టంగా ప్రకటించారు. ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదు పెంచబోం అన్న స్పష్టమైన హామీతో పాటు, ట్రూ అప్‌కు బదులు ట్రూ డౌన్ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందని





మిగతా 6లో




ఒంగోలు మంగమూరు రోడ్డులోని భూగర్భ గనుల శాఖ కార్యాలయంలో అవినీతి మరోసారి బట్టబయలైంది. మైన్స్ అండ్ జియాలజీ శాఖలో సర్వేయర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ ఆసిఫ్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్టు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో నెల్లూరు ఏసీబీ అధికారులు శుక్రవారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. విజయవాడలో నివాసం ఉంటున్న ఆసిఫ్ ప్రస్తుతం ఒంగోలు మైన్స్ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తుండగా, గతంలో నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహించారు. ఆయన అక్రమంగా కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టినట్టు ప్రాథమిక సమాచారం అందడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు.

# ఒంగోలు మైన్స్‌లో అవినీతి కంపు

**కోట్ల ఆస్తుల సర్వేయర్‌పై ఏసీబీ పంజా**

**విజయవాడ, కనిగిరి, మార్కాపురం, ఒంగోలులో తనిఖీలు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు మంగమూరు రోడ్డులోని భూగర్భ గనుల శాఖ కార్యాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్న అబ్దుల్ ఆసిఫ్ అక్రమ ఆస్తులపై నెల్లూరు ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించారు. విజయవాడలో నివాసం ఉంటున్న సర్వేయర్ అబ్దుల్ ఆసిఫ్.. ఒంగోలు మైన్స్ అండ్ జియాలజీ కార్యాలయంలో సర్వేయర్‌గా పని చేస్తున్నారు. ఆయన గతంలో నెల్లూరులో పనిచేశారు. ఆసిఫ్ ప్రస్తుతం ఒంగోలులో పనిచేస్తుండగా ఆయన పై ఆదాయానికి మించి ఆస్థులు ఉన్నట్టు ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో విజయవాడలోని ఆయన నివాసం, ఆయన స్వగ్రామం మార్కాపురం, అత్తగారి ఊరైన కనిగిరిలలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఒంగోలు మైన్స్ కార్యాలయంలో పలు రికార్డులు తనిఖీలు చేశారు. సర్వేయర్

మిగతా 6లో



8 లో...

## పర్యాటకంతో యువతకు ఉపాధి, ఉద్యోగాలు

**పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేయాలి**

**పర్యాటకం, పోర్టుతో జిల్లా మరింతగా అభివృద్ధి**

**పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**



3 లో...

## అడవిని చీల్చి.. తెల్లరాయి దోపిడీ

**నేరేడుపల్లి, మురుగమ్మి అడవిలో అక్రమార్కుల పాగా**

**భారీ యంత్రాలతో రాత్రింబవళ్లు యథేచ్ఛగా తవ్వకాలు**

**తరలించేందుకు సిద్ధంగా ఉన్న భారీ నిల్వాలు**

## ఏపిలో నూతన రైల్వే లైన్ల ఏర్పాటుకు చర్యలేవి: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపీలో నూతన రైల్వే లైన్ల ఏర్పాటుకు చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. గత 5 సంవత్సరాల్లో మంజూరై యిన పూర్తి అయిన నిర్మాణంలోని రైల్వే ప్రాజెక్టులు నిధులు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైశ్నవ్ వివరణ ఇచ్చారు. రైల్వే ప్రాజెక్టుల పరిధి పెచ్చు కనుక, వాటి ఏర్పాటు రాష్ట్రాలను బట్టికాక, రైల్వే జోన్లను బట్టి ఆదాయం, రద్దీ, భుసేకరణ, అనుమతులు, రాష్ట్రాల యంపిల కోరికలు, రైల్వే అవసరాలు, కొనసాగుతున్న ప్రోజేక్టులు, నిధుల లభ్యత మొదలగు అంశాలపై ఆధారపడి మంజూరు చేయబడునని తెలిపారు. మౌలిక భద్రతా పనులకు 2 తెలుగు రాష్ట్రాల లో 2009-14 సంవత్సరాల్లో బడ్జెట్ కేటాయింపు రూ.886 కోట్లు చేయబడగా, 2014-25 ఆంధ్రప్రదేశ్ కు రూ.9,417 కోట్లు కేటాయింపు జరిగింది. 2009-14లో 363 కి.మీ 2014-25లో 1,582 కి.మీ. కొత్త రైల్వే లైన్లు నిర్మించబడ్డాయని తెలి పారు. 01-04-2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో రూ.6,413 కోట్లతో 12 నూతన లైన్లు రూ. 21,626 కోట్లతో 27 లైన్లు డబ్లింగ్ పనులు నిర్మాణంలో వున్నాయని తెలిపారు. విజయవాడ - మచిలీపట్నం, భీమవరం నిడదవోలు, రాయచూర్-గుంతకల్, గుంతకల్ - కల్లూరు, యెలహంక - పెనుగొండ, గుత్తి--ధర్మవరం, కొత్తవలస -కోరాపుట్, గుంతకల - గుంటూరు, పెనుగొండ - ధర్మవరం, గుత్తి - పెండేకల్లు, గుంటూరు - గుంతకల్ లైన్లు డబ్లింగ్ పనులు జరుగుచున్నాయని తెలిపారు. విజయవాడ - గూడూరు, విజయనగరం - నేర్గుండి - కొత్తవలస, దువ్వాడ - సింహాచలం, గూడూరు - రేణిగుంట మధ్య 3-4వ లైన్లు నిర్మాణంలో ఉన్నాయని



మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## తిరునాళ్ళకు ఆహ్వానం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్ :చిన్నగంజాం మండలం సోపిరాల శివాలయం వద్ద ఈ నెల 15న జరిగే మహాశివరాత్రి తిరునాళ్ళ ను పురస్కరించుకొని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ను కలిసి గ్రామ ప్రముఖులు ఆహ్వానించారు. తిరునాళ్ళకు తప్పని సరిగా హాజరు కావాలసి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ టీఎస్ఆర్ ఆంజనేయులు కోరారు. ఆహ్వానించిన వారిలో చిన్నగంజాం గ్రామ ప్రముఖులు నున్నా హరినాధ్‌బాబు, చెరుకూరి రాఘవ తదితరులు ఉన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన ముప్పాళ్ళ ప్రసాద్ కు అత్యవసర చికిత్స కొరకు ఎల్ఓసి ద్వారా 12 లక్షలు రూపాయలు చెక్కును క్యాంపు కార్యాలయ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావకు కృతజ్ఞతలు తెలిపారు.



## డ్రైనేజీ కాలువ నిర్మాణం

కారంచేడు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మురుగు నీటి కాలువల నిర్మాణ పనులను అధికారులు శుక్రవారం ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలగా మురుగునీటి పారుదలకు కాలువలు లేక అవస్థలు పడుతున్నామని చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డుపై నీళ్లు నిలిచి ఇళ్ల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులకు గురయ్యే వాళ్ళమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో మురుగు కాలువ పనులు ప్రారంభం అవడం సంతోషంగా ఉందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ఎంపీడీవో నేతాజీ సర్పంచ్ బాలిక శివపార్వతి కి కృతజ్ఞతలు తెలిపారు.



## కుష్టు వ్యాధి నిర్మూలనపై ర్యాలీ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ ధారా రవి కిరణ్మై ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తల జాతీయ కుష్టు వ్యాధి నివారణ,ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు.అనంతరం సర్పంచ్ దారా రవి కిరణ్మై ఆధ్వర్యంలో కుష్టు నివారణ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ మంగ రాజు, వీఆర్వో పి కాళీ కృష్ణ,హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం కుమారి,ఆశ కార్య కర్తలు, గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య సాయం



చుండూరు (భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చుండూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందింది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితుల వైద్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు గారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించగా,వాటిని పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం మంజూరు చేయబ డింది. గ్రామాల వారీగా లబ్ధిదారులు యడ్లపల్లి గ్రామ నివాసి ముప్పవరపు కిషోర్ కు రూ1,00,190లు, ఈగలపాటి చంద్రిక కు రూ 42,983 లు,వలివేరు గ్రామం కు చెందినఈమని బసవ ఉమమల్లేశ్వరికి రూ 25,795 లు,బుస్సా కల్పన కు రూ 37,205 లు, మందూరు గ్రామంకు చెందిన మోదుకూరు బుచ్చిబాబు కు రూ 45,800 లు మోదుకూరు గ్రామం కు చెందిన షేక్ జున్ను సాహెబ్ కు రూ 41,984 లు,చుండూరు గ్రామ నివాసి సిద్దాల నాగేశ్వరరావు కు రూ 42,000 లు దుండిపాలెం గ్రామంకు చెందిన మరిప్రోలు జస్విత(చైల్డ్)కు రూ 40,800 లు మొత్తం సహాయం:ఈ సందర్భంగా మొత్తం 8 మంది లబ్ధిదారులకు రూ 3,76,757లు మంజూరైన మొత్తాన్ని లబ్ధిదారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు శుక్రవారం స్వయంగా అందించారు.

## పేదవారికి సేవలందించడం శుభపరిణామం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ముందుకు రావడం శుభ పరిణామం అని చందోలు ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ అన్నారు. చందోలు గ్రామానికి చెందిన మల్లెల ఏసోబు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ కుటుంబ పోషణకు కష్టంగా మారడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా చందోలు ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు కలిసికట్టుగా పేదవారికి సేవలందిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. చందోలు గ్రామానికి చెందిన మల్లెల ఏసోబు రోడ్డు ప్రమాదానికి గురై వైద్యశాలలో చికిత్స పొంది కుటుంబ పోషణ గడవక ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదవారికి సేవలు అందించడానికి మేమున్నామంటూ ముందుకు వచ్చి తన చేతుల మీదుగా బాధితుడికి ఆర్థిక సహాయం అందించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి యువత మరింత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, నందిపాటి శ్రీరామ్ సునీల్,నరాల శెట్టి నాగరాజు,పెద్దమల్లు శ్రీకాంత్, అక్కి శ్రీను, నరాలశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం: ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (P-4) కార్యాలయంలో 'ప్రజా దర్బార్' (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల వద్ద నుండి ఆయన స్వయంగా వినతులు, ఫిర్యాదు లను స్వీకరిం చారు.ప్రధానంగా పెన్షన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు మరియు భూ సంబంధిత సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. అర్జీలు స్వీకరించిన వెంటనే ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి. ప్రజలు సమర్పించిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, ప్రతి అర్జీదారునికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన సూచించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా సమస్యల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందే వరకు విశ్రమించమని అన్నారు.

## ప్రపంచకప్ విజేత అనురాధరెడ్డిని సత్కరించిన ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: ఢిల్లీలో జరిగిన రెండవ షూటింగ్ బాల్ ప్రపంచ కప్ పోటీలలో భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి, అద్భుత ప్రదర్శనతో బంగారు పతకం సాధించిన బాపట్ల జిల్లా క్రీడాకారిణి పి. అనురాధ రెడ్డి శుక్రవారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే శ్రీ ఆమెను సాదరంగా ఆహ్వా నించి, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పత కం సాధించి బాపట్ల ఖ్యాతిని ప్రపంచ వ్యాప్త ంగా చాటినందుకు తన సంతోషాన్ని, గర్వాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించి , అభినందనలు తెలియజేశారు. ఒక సామాన్య గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, కష్టపడి ప్రపంచ కప్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం మన జిల్లాకే గర్వకారణం. అను రాధ రెడ్డి గారు ఎంతోమంది యువ క్రీడాకా రులకు స్ఫూర్తిదాయకం. ఆమె భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలన్నారు. ఏట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకట లక్ష్మి, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## వ్యక్తిత్వ వికాసం ప్రాక్టికల్ ట్రైనింగ్

రేపల్లె, మేజర్‌న్యూస్: వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, జీవిత నైపుణ్యాలు ప్రాక్టికల్ ఆలోచనల ప్రతి విద్యార్థికి చాలా అవసరమని ప్రసిద్ధ ఆబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పి. శ్రీమన్నారాయణ సూచించారు. శుక్రవారం స్థానిక ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం ప్రాక్టికల్ ట్రైనింగ్ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నైపుణ్యం పై ఆధారపడితే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభతరం అవుతుందన్నారు అందులో భాగంగానే చదువుతూ రాయడం ద్వారా ఎక్కువ జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ ఎన్ సుభాషిణి, అర్ధ శాస్త్ర అధ్యాపకులు డా. కే. భాస్కర్ రావు, ఫిజికల్ డైరెక్టర్ డా. ఎమ్ బుజ్జిబాబు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## 3ఏ సైడ్ వాలీబాల్ రాష్ట్ర జట్టు ఎంపిక

కర్లపాలెం, మేజర్‌న్యూస్: క్రీడలతో ఆరోగ్యం ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని 3 ఏ సైడ్ వాలిబాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల శ్యామ్యూల్ పేర్కొన్నారు

కర్లపాలెం పికెర్ జూనియర్ కళాశాల ప్రాంగణం లో 3 ఏ సైడ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో ప్రతిభకనబరిచిన వారితో రాష్ట్రస్థాయి జట్టును ఎంపిక చేసారు.ఈ సందర్భంగా శ్యామ్యూల్ మాట్లాడుతూ ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన సుమారు 200 మంది బాలురు పోటీపడ్డారన్నారు.బాలుర విభాగంలో బాపట్ల జిల్లా ప్రథమ స్థానం,తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ స్థానం, గుంటూరు జిల్లా తృతీయ స్థానాలు సాధించాయన్నారు. విజేతలకు షీల్డ్,బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైష్ణవి అకాడమీ అధ్యక్షులు నరేంద్ర, రాష్ట్ర 3 ఏ వాలీబాల్ అధ్యక్షులు పమిడి రవీంద్ర, జిల్లా సెక్రటరీ బత్తుల వీరశేఖర్,పిడిలు సుబ్బారెడ్డి, చీరాల వెంకటేశ్వర్లు,నాగమణి,విజయ్,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 9న చీరాల ఆర్.డి.ఓ ఇంకొల్లు రాక

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఈనెల 9వ తేదీ సోమవారం ఇంకొల్లు తహశీల్దారు కార్యాలయంలో జరిగే రెవెన్యూ క్లినిక్ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమానికి చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి కె.చంద్రశేఖర్ నాయుడు రానున్నట్లు తహశీల్ధారు ఏ.వి.ఎస్. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలు ఉన్న ప్రజలు సోమవారం నిర్వహించే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి హాజరై అర్జీలు ఇచ్చి సమస్యలను విన్నవించుకోవాలని తహశీల్ధారు కోరారు.

# ఒంటరి మహిళ హత్య కేసు ఛేదించిన పోలీసులు

## కనిగిరి డీఎస్పీ ఈశ్వర్‌యశ్వంత్ వెల్లడి

పొదిలి, మేజర్‌న్యూస్: ఒంటరిగా ఉంటున్న మహిళను అతి కిరాతకంగా హత్య చేసిన నిందితుడిని మార్కాపురం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో కనిగిరి డీఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ విలేకరు లకు వెల్లడించారు. మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామానికి చెందిన ఏడుకొండలుకు పలువురు మహిళలతో అక్రమ సంబంధాలు ఉన్నాయని అదే గ్రామానికి చెందిన మృతురాలు బుల్లెమ్మ ద్వారా అతని భార్యకు తెలిసింది. దీనిపై భార్యా భర్తల మధ్య గొడవ జరగడంతో, ఆమె తన పిల్లలను తీసుకుని పుట్టిం టికి వెళ్లిపోయింది. తన కాపురం కూలడానికి కారణమైన బుల్లెమ్మపై అప్పటి నుండి ఏడుకొండలు పగ పెంచుకున్నాడు.కొన్ని నెలల క్రితం బుల్లెమ్మ భర్త మరణించడం, పిల్లలు



ఉపాధి నిమిత్తం వేర్వేరు ప్రాంతాల్లో ఉండటంతో ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంటున్నది. ఈ క్రమంలో, 2025 డిసెంబర్ 18వ తేదీ రాత్రి సమయంలో ఏడుకొండలు ఆమె ఇంటికి వెళ్లి, తన కోరిక తీర్చాలని ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరిం చడంతో, విషయం బయటకు తెలిస్తే తన పరువు పోతుందని భావించిన నిందితుడు, పక్కా పథకం ప్రకారం ఇంట్లోనే ఉన్న ప్లాస్టిక్ తాడుతో ఆమె మెడను బిగించి హత్య చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేయడంతో, తప్పించుకోవడం సాధ్యం కాదని భావించిన నిందితుడు ఈరోజు గ్రామ వీఆర్వో కిలారి సుబ్బారావు ఎదుట లొంగిపోయి తన నేరాన్ని అంగీకరించాడు. కేసును అతి తక్కువ కాలంలో ఛేదించి నిందితుడిని పట్టుకున్న కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, పొదిలి సర్కిల్ సీఐ ఎం. రాజేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ షాకీర్, కానిస్టేబుల్ కోటేశ్వరరావు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# యూనిఫైడ్ సర్వే గడువులోపు పూర్తి చేయాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

యూనిఫైడ్ సర్వేను నిర్దిష్ట గడువులోపు సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యూనిఫైడ్ సర్వే, టీచర్స్ అటెండెన్స్, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై సమీక్ష చేపట్టారు.యూనిఫైడ్ సర్వే పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. రైతులకు పాస్‌బుక్కులు పంపిణీ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో వీఆర్వోలకు మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు. మిగతా అన్ని శాఖల సిబ్బంది ఈ సర్వేలో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. పి4 వెరిఫికేషన్ సర్వేను త్వరగా పూర్తి చేసి బంగారు కుటుం బాలను గుర్తించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న



సిటిజన్ ఈకేవైసీ నివేదికలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. వాట్సాప్ సేవలపై కూడా సర్వే నిర్వహించాలని తెలిపారు. మండల ఎంఈఓలతో విద్యార్థులు, ఉపాధ్యా యుల హాజరుపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, సచివాలయల కొ ఆర్డినేటర్ యశ్వంత్ పాల్గొన్నారు.

# గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యం

ఇంకొల్లు, చిన్నగంజాం, మేజర్ న్యూస్: పల్లెపాలెం గ్రామపంచా యతీ పరిధిలోని బాపయ్యనగర్ సముద్ర తీరంలో గల్లంతైన ఇంకొల్లు మండ లం దుద్దుకూరు గ్రామానికి చెందిన విద్యార్థులు చందలూరి శ్రీరామ్(15), బిక్కి అవినాష్(15)ల మృతదే హాలు లభ్యమయ్యాయి. శ్రీరామ్ మృతదేహం





శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఘటనా స్థలానికి కొద్ది దూరంలో చేపల వేటకు వేసిన వలలో చిక్కు కొంది. దీంతో మృతదేహాల కోసం గాలిస్తున్న పోలీస్ సిబ్బందికి స్థానిక మత్స్యకారులు సమాచారం అందిం చారు. అవినాష్ మృతదేహం పది గంటల సమయంలో ఘటనా స్థలానికి 500 మీటర్ల దూరంలో లభ్య మయింది. ఈ రెండు మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాలింపు చర్యల్లో తహసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు, ఇంకొల్లు సీఐ వైవి రమణయ్య, పోలీస్ సిబ్బంది, మెరైన్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శోకసముద్ర ంలో దుద్దుకూరు : చీరాల పోస్టు మార్టం అనం తరం మృతదేహాలు దుద్దుకూరు చేరటంతో గ్రామంలో బంధువుల రోదనలు మిన్నంటాయి. తల్లిదం డ్రులు కన్నీరు మున్నీరుగా విలపి స్తున్నారు. ఎస్సీ కాలనీలో భారీగా మృతదేహాలు చూసేం దుకు గ్రామస్తులు తరలివచ్చారు. మృత దేహాలను ఇంకొల్లు మండల విద్యాశాఖాధికారి ఏ.శ్రీనివాసరావు, ఆచార్యరంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కఠారి భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.

# పోలీసుల రక్షణలో ముగ్గురు బాలికలు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం సమీపంలోని దిగమర్రు జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు బాలికలను పోలీసులు గుర్తించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌లో ఎస్సై జనార్ధన్ విచారణ చేపట్టగా, ఆ ముగ్గురు బాలికలు నెల్లూరు జిల్లాకు చెందిన వారని, నెల్లూరులోని ఓ చారిటీ హోమ్ నుంచి పారిపోయి వచ్చినట్లు వెల్లడించారు. బాలికల సంబంధీకులు, చారిటీ హోమ్ నిర్వాహకులను గుర్తించే దిశగా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ





బాలికల వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై జనార్ధన్ కోరారు.

# అడవిని చీల్చి.. తెల్లరాయి దోపిడీ

## నేరేడుపల్లి, మురుగమ్మి అడవిలో అక్రమార్కుల పాగా

## భారీ యంత్రాలతో రాత్రింబవళ్లు యథేచ్ఛగా తవ్వకాలు

## తరలించేందుకు సిద్ధంగా ఉన్న భారీ నిల్వలు

పామూరు, మేజర్‌న్యూస్: పీసీపల్లి మండలంలోని నేరేడుపల్లి, మురుగమ్మి అటవీ ప్రాంతం తెల్లరాయి అక్రమ తవ్వకాలకు మాఫియాగా మారుతోంది. కనిగిరి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అడవి లోతుల్లో భారీ యంత్రాలతో విలువైన తెల్లరాయిని యథేచ్ఛగా తవ్వి బయటకు తరలిస్తున్నారు. గత నాలుగు నెలలుగా అక్రమ రవాణా నిరాటంకంగా కొనసాగుతున్నా అరికట్టాల్సిన ఫారెస్ట్ అధికారులు కన్నెత్తిచూసిన దాఖలాలు లేవు. అటవీ ప్రాంతంలోకి సాధారణ వాహనాలు వెళ్లడమే కష్టమయ్యే పరిస్థితుల్లో భారీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టి తెల్లరాయిని బయటకు తీసి తరలిస్తున్నారు. పీసీపల్లి మండలాన్ని కేంద్రంగా చేసుకుని తెల్లరాయి రవాణా రాత్రింబవళ్లు కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని మార్గాల్లో రవాణా మరింత సురక్షితంగా సాగేందుకు మార్గాలు మార్చడం వాహనాల కదలికలు రహస్యంగా ఉంచడం వంటి చర్యలు కూడా జరుగుతున్నట్లు సమాచారం. అడవి నుంచి తీసిన తెల్లరాయిని తరలించకుండా కొన్నిచోట్ల భారీగానే నిల్వ చేసినట్లు తెలుస్తోంది. అంటే ఒకేసారి పెద్ద మొత్తంలో బయటకు తరలించేలా అడవి లోతుల్లోనే స్టాక్‌పాయింట్లు సిద్ధం







చేసినట్టు సమాచారం. తెల్లరాయి తవ్వకాల వల్ల అడవి నేల క్షీణించడం, చెట్ల వేర్లు దెబ్బతినడం, జంతువుల సంచారం అస్తవ్యస్తం కావడం, నీటి వనరులు ప్రభావితం కావడం వంటి పర్యావరణ నష్టం సంభవించే ప్రమాదం ఉంది. నేరేడుపల్లి, మురుగమ్మి అటవీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై తక్షణమే ప్రత్యేక తనిఖీలు, పహారా చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై మాత్రమే కాకుండా, వాటిని అడ్డుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎన్‌జిపాడు ఎస్సైగా మహేంద్ర నాయక్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు నూతన ఎస్సైగా బీవీ మహేంద్ర నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం అక్కడ విధులు





నిర్వహిస్తున్న ఎస్సై షేక్.రజియా సుల్తానా బేగం మెడికల్ లీవ్ పై వెళ్లారు. దీంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఉత్తర్వుల మేరకు బీవీ మహేంద్ర నాయక్ ఈ బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై మహేంద్ర నాయక్ గతంలో కందుకూరు, నెల్లూరు జిల్లాలో పని చేశారు.

# ప్రమాదంలో ఒకరి మృతి

లింగసముద్రం, మేజర్‌న్యూస్: బైకు అదుపు తప్పి వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని చిన్నపవని గ్రామ సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై జి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం గుడ్లూరు మండలం గుండ్లపాలెం గ్రామానికి చెందిన బచ్చు వేణు (37) ద్విచక్ర వాహనం మీద అత్తగారింటికి వెళుతుండగా చిన్నపవని గ్రామ సమీపంలోకి వచ్చేసరికి బైక్ అదుపుతప్పి తల రోడ్డుకి బలంగా తగలడంతో తీవ్ర గాయాలు అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు.కేసు నమోదు చేసి మృతదేహాన్ని కందుకూరి ఏరియా వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతమా గులూరులో బల్లికురవ రోడ్డులో బస్ స్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడు



మృతి చెందిన వ్యక్తి మండలంలోని లేదా పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తి అయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.


## దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం రావెల గ్రామం డోర్ నెంబర్ 3-3 కాపురస్తురాలు షేక్ నాగూర్ బి కు చెందిన సర్వేనెంబర్ 379/1 ఏరుగా నల్లపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు 26-5-2015 న రిజిస్ట్రేషన్ జరిగింది. దస్తావేజు నెంబర్ 4475/2015 సంబంధించిన య 0.25 సెంట్లు భూమి యొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఈ భూమి యొక్క హద్దులు

తూర్పు: కడప చంద్రం గారి భూమి హద్దు
దక్షిణం: షేక్ హుస్సేన్ వగైరాల భూమి హద్దు
పడమర: తాళ్ల ప్రతాపరెడ్డి గారి భూమి హద్దు
ఉత్తరం: ఈ రోజున నాచే మహమ్మద్ సాదిక్ గారు సెటిల్మెంట్ పొందిన భూమి హద్దు తాలూకు భూమి ఒరిజినల్ దస్తావేజు పోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు

**ఇట్లు**
**షేక్ నాగూర్‌బి, భర్త మొహమ్మద్ సాదిక్**
**డోర్ నెంబర్ 3-3, రావెల గ్రామము**
**తాడికొండ మండలం, గుంటూరు జిల్లా,**
**ఆంధ్ర ప్రదేశ్. ఫోన్ నెంబర్: 9866809577**

## దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, తెనాలి టౌన్ చెంచుపేట అమరావతి ప్లాట్స్ మసీదు దగ్గర డోర్ నెంబర్ 10-52-5 కాపురస్తుడు మొహమ్మద్ సాదిక్ కు చెందిన సర్వేనెంబర్ 379/1 ఏరుగా నల్లపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు 26-5-2015 న రిజిస్ట్రేషన్ జరిగింది. దస్తావేజు నెంబర్ 4474/2015 సంబంధించిన య 0.25 సెంట్లు భూమి యొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఈ భూమి యొక్క హద్దులు

తూర్పు: కడప చంద్రం గారి భూమి హద్దు
దక్షిణం: ఈరోజు నాచే షేక్ నాగూర్‌బి గారు సెటిల్మెంట్ పొందిన భూమి హద్దు
పడమర: తాళ్ల ప్రతాపరెడ్డి గారి భూమి హద్దు
ఉత్తరం: నా తాలూకు నిల్వ భూమి హద్దు (షేక్ చిన్న మహమ్మద్ హనీఫ్) తాలూకు భూమి ఒరిజినల్ దస్తావేజు పోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు

**ఇట్లు**
**మొహమ్మద్ సాదిక్,**
**s/o మొహమ్మద్ అఫ్రోజ్ అహ్మద్,**
**డోర్ నెంబర్ 10-52-5,**
**అమరావతి ప్లాట్స్ మసీదు దగ్గర, చెంచుపేట,**
**తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.**
**ఫోన్ నెంబర్: 9533387888**

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## సఖి వన్ స్టాప్ సెంటర్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఐ.సి.డి. యస్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించబోయే సఖీ ఒన్ స్టాప్ సెంటర్ బిల్డింగ్ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం భూమి పూజ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, బాపట్ల పట్టణం అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రికి ముస్తాబైన ముఖద్వారం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల దిగువ శ్రీశైలంగా పిలవబడే దోర్నాల్లోని ముఖద్వారానికి, మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల దేవస్థానం ఈవో నిధులను కేటాయించి ముఖద్వారానికి రంగులు, రంగుల విద్యుత్తు దీపాలను అలంకరణ చేశారు. రంగురంగుల విద్యుత్ బల్బులను ఏర్పాటు చేయడంతో దోర్నాల్లో మహాశివరాత్రి పండుగ వాతావరణం ఏర్పడింది. అదేవిధంగా స్థానిక శివా సదనంలో విద్యుత్ అలంకరణ సూచన ప్రతి ఒక్కరూ ముఖద్వారాన్ని చూసి యాత్రికులు, ప్రయాణికులు ప్రజలు ఎంతో కలగాఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కార్యకర్తే పార్టీకి ప్రాణం: ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు. మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎన్నికల విజయానికి బూత్ స్థాయి వ్యవస్థ కీలకమని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన. ఫోకస్ బూత్‌ల వర్క్ షాప్ కార్యక్రమములో పాల్గొన్నారు ఈ సందర్భంగా ,నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఏలూరి మాట్లాడుతూ .తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని,. అపార అనుభవం, మేధస్సు, అంకితభావం కలిగిన నేతగా చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని .రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని, రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తున్నారని. ఆయన వయస్సు, మేధస్సును దృష్టిలో ఉం చుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా ప్రతి కార్యకర్త రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు.

**సంస్థాగత బలోపేతమే లక్ష్యం..**

సంస్థాగత బలోపేతమే లక్ష్యం పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ప్రతి బూత్‌లో ఓటర్ల పూర్తి వివరాలు, స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమాచారం స్పష్టంగా ఉండాలని.ఎన్నికల రోజే కాదు ఎన్నికల ముందు రోజు, ఎన్నికల తరువాత కూడా బూత్ స్థాయి వ్యవస్థ బలంగా ఉండాలి. అదే పార్టీకి శాశ్వత బలం అని గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు తెలుగుదేశం పార్టీని పటిష్టంగా నిలబెట్టాలంటే క్రమశిక్షణ, సమన్వయం తప్పనిసరిగా అవసరమని ఏలూరి అన్నారు .పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గౌరవం లభించేలా వ్యవస్థ ఉండాలి. "కార్యకర్తే పార్టీకి ప్రాణం"అని అన్నారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములు రీసర్వే: కలెక్టర్







నగరం, మేజర్ న్యూస్: రీ సర్వే ప్రక్రియ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల సరిహద్దులు, విస్తీర్ణం ఖచ్చితంగా నిర్ధారించామని, దీనితో భూ వివాదాలు తగ్గడమే కాకుండా రైతులకు రుణాలతో పాటుగా ప్రభుత్వ పథకాలు సులభంగా అందుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దవరంలో రీ సర్వేలో భాగంగా మీ భూమి-మీ హక్కు రాజముద్రతో కూడిన భూహక్కు పత్రాలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రీ సర్వేలో కార్యక్రమం చేపట్టిందన్నారు. గ్రామంలో 355 మంది రైతులకు పాస్ పుస్తకాలుండగా, 276 పుస్తకాలు అందజేశామని, మిగిలిని 49 మంది రైతుల పాస్ పుస్తకాల్లో తప్పులు దొర్లినందున సవరణ చేసి అందజేస్తామన్నారు. ఈ పాస్ పుస్తకాలను రైతులు భద్రపరుచుకోవాలని సూచించారు. భూమిపై ఏదో ఒక పంట వేసి వుండాలని, ప్రకృతి వ్యవసాయం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారంలో స్థానిక అధికారులు రైతులకు అందుబాటులో వుంటూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. డ్వాక్రా మహిళలకు చేతివృత్తుల ద్వారా అదనపు ఆదాయం వచ్చేవిధంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో రీ సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు, ఆయా మండల తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బందిని అభినందించారు. ప్రతి శనివారం జిల్లా కలెక్టరేట్‌లో సీనియర్ సిటిజన్లకు నిర్వహించే కోర్టు కేసుల్లో అధికంగా భూ సమస్యలే వుంటున్నాయని, 65 సంవత్సరాలు నిండిన ప్రతి రైతు తమకున్న భూమిని పిల్లలందరికీ సమానంగా వ్రాసియివ్వాలని సూచించారు. తొలుత శ్రీ రంగనాయక స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరేరామ్, ఆర్డీఓ ఎన్. రామలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్, మండల తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, నియోజక వర్గ జనసేన పిఓసి మత్తి భాస్కరరావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, రైతులు, రెవెన్యూ, పంచాయితీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ సేవలు ఎమ్మెల్యే కొండయ్య ప్రశంసలు

చీరాల, మేజర్‌న్యూస్: వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఆవరణలో విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి వారి దివ్య ఆశీస్సులతో ప్రారంభమైన ఈ కార్యక్రమాల్లో శాసన సభ్యులు ఎంఎం కొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ట్రస్ట్ చేపడుతున్న సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం, పేద విద్యార్థులకు విద్యా ఫీజుల చెల్లింపుకు సహాయం అందజేశారు. టీబీ పేషెంట్స్‌కు ఆరు నెలలపాటు సుమారు 200 మందికి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద పోషకాహార కిట్లు అందజేశారు.ట్రస్ట్ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎన్. పార్వతికి రూ.2,000, కె. లతకు రూ.2,500, ఎం. శ్రీలక్ష్మికి రూ.3,000, ఎం. పార్వతికి రూ.2,500, పరిమి శివయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000, కె. శశికుమార్‌కు వైద్య ఖర్చుల కోసం రూ.10,000 సహాయం అందజేశారు. వీరందరికీ ఆరు నెలలపాటు వైద్య సహాయం కొనసాగిస్తామని తెలిపారు. అలాగే కోట



వెంకటరమణకు రూ.30,000, పఠాన్ ఫర్జాన్‌కు రూ.30,000 కళాశాల ఫీజుల నిమిత్తం చెక్కులు అందజేశారు. నాగవరపు పార్వతి ఇంటి నిర్మాణానికి రూ.25,000 చెక్కును అందజేశారు. పోస్టుమాన్‌కు రూ.7,500 విలువైన సైకిల్‌ను అందించారు. మహాశి వరాత్రి సందర్భంగా చీరాల శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి కె. శ్రీనివాసరావుకు రూ.20,000 అందజేశారు. కీర్తివారిపాలెం గ్రామంలో సిమెంట్ బల్లల ఏర్పాటుకు రూ.15,000 సహాయం చేశారు.అదేవిధంగా పేరాల ఓంకార క్షేత్రం నిర్మాణానికి రూ.2 లక్షలు, లింగాపురం శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠకు రూ.1 లక్ష విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు ఎంఎం



కొండయ్య మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, ఆధ్యాత్మిక రంగాల్లో స్వామి శ్రీ రామానంద సరస్వతి చేస్తున్న సేవలు పేదలకు ఎంతో భరోసానిస్తున్నాయని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ పనులను శాసన సభ్యులు ఎంఎం కొండయ్యతో కలిసి స్వామి శ్రీ రామానంద సరస్వతి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కుమార్, వైద్యశాల సూపరింటెండెంట్ శ్రీకాంత్, పూర్వి స్కాన్ ఎండీ డాక్టర్ పేట శ్రీకాంత్, ఆసుపత్రి సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఐరా' నూతన ప్రైవేటు హాస్పిటల్ ప్రారంభోత్సవం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని ప్రజలు వైద్యం రీత్యా ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులు సదుపాయాలతో ఆర్టీసీ బస్ స్టాండు వద్ద నూతనంగా నిర్మించిన ఐరా (ఐరా) హాస్పిటల్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మార్కాపురం జిల్లా కలెక్టర్ రాజ బాబు ప్రారంభించారు. నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు ఎప్పు డూ అందుబాటులో ఉండాలని పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్‌ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని, జిల్లా కలెక్టర్ రాజబాబుని శాలువా పూలమాలతో ఘనంగా సన్మాని ంచారు కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ నాయ కులు కౌన్సిలర్‌లు, వార్డు నాయకులు, నియోజకవర్గం కూట మి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు హాస్పిటల్ ప్రారంభోత్సవంలో భారీగా పాల్గొన్నారు.



## పి4 స్ఫూర్తితో బాపట్ల సేవాసేతుకు విశేష స్పందన : కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

పి4 స్ఫూర్తిగా జిల్లాలో ప్రారంభించిన బాపట్ల సేవాసేతు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి మంచి స్పందన లభిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం



జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ అధికారి సిహెచ్. నరేష్ ఒక ఇన్సినిరేటర్ పరికరాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ ఇన్సినిరేటర్‌ను చీరాల ఏపీ మోడల్ స్కూల్‌కు అందించినట్లు కలెక్టర్ తెలిపారు.సమాజ సేవ చేయాలనే భావన ఉన్న వారికి బాపట్ల సేవాసేతు ఒక చక్కటి వేదికగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్ పాల్గొన్నారు.

## నేడు ఎంపి మాగుంట పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు రామ్‌నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. 10.30కి ప్రకాశం భవనంలోని పిజిఆర్‌ఎస్ సమావేశ మందిరంలో జరుగు దిశాకమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## చిన్నారికట్లలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన జేసీ పులి శ్రీనివాసులు

-6 ఏ కేసు నమోదు -



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: మండలంలోని చినారికట్లలో రేషన్‌దుకాణాన్ని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. లబ్ధిదారులకి సక్రమంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం లేదన్న సమాచారంతో రేషన్ దుకాణాన్ని జెసి తనిఖీ చేశారు. బియ్యం, ఇతర నిత్యవసర సరుకులు పరిశీలించగా, తేడాలు ఉన్నట్లు వెల్లడైంది. పంపిణీ సక్రమంగా చేయట్లేదని కార్డుదారుల ఫిర్యాదు మేరకు తనిఖీలో నిర్ధారణ కావడంతో 6 ఏ కేసు నమోదు వేశారు. జెసితో పాటు తహసిల్దార్ ఆవులసురేష్,విఆర్ఓ కే రాజశేఖర్‌రెడ్డిలు ఉన్నారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## మధ్యాహ్నం భోజనం సక్రమంగా అమలు చేయాలి: ఎంఈఓ



తాళ్లూరు,మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్‌సివిఆర్) మోడల్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల వార్షిక తనిఖీ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జి.సుబ్బయ్య, సుధాకర్, అబ్బర్వర్లు పాల్గొని ఉపాధ్యాయులచే మోడల్ లెసన్స్ చెప్పించి విద్యార్థుల ప్రగతిని అంచనా వేశారు. మండల విద్యాశాఖ అధికారులు వార్షికతనిఖీ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల రోల్ పెంచాలని, మధ్యాహ్న భోజన పథకంను సక్రమంగా అమలు పరచాలని, విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ పి.సుబ్బారావు, మండల విద్యాశాఖ అధికారులతో పాటు అబ్బర్వర్లు వెంకటేశ్వర్లు, శర్మ, అశోక చక్రవర్తి, శేషు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.పద్మజ,

ఉపాధ్యాయులు శిరీష గిరి, కళ్యాణి, మంజుల, సిఆర్‌పి మారుతి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కోటయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ నిర్మమహేశ్వరస్వామి రథం పనులు ప్రారంభం



పొదిలి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, శివరాత్రి మరుసటి రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ పార్వతీ సమేత నిర్మమేశ్వర స్వామి వారి రథోత్సవ ఏర్పాట్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో రథ నిర్మాణ పనులకు రథనిర్మాణ దాత మరియు ఆలయ అధికారులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, టెంకాయలు కొట్టి పనులను ప్రారంభించారు. స్వామివారి రథోత్సవం ఊరిఉత్సవంగా, కనులపండువగా నిర్వహించడం మన ఆనవాయితీ అని ఈ సందర్భంగా ప్రముఖులు పేర్కొన్నారు. భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా, రథాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గత నిర్మాణదాత సామంత పూడి నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డి, నిర్మామహేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వరికుంట్ల అనిల్, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ ఇమాంస, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకట్ రెడ్డి, ఉప్పలపాడు సొసైటీఅధ్యక్షులు ఉలవ గోపి,మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు,ఏఎంసీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను, ప్రముఖ విద్యుత్‌కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, కల్లూరి సోమయ్య, వాకా సుబ్బారెడ్డి, హనుమంతరావు, సామి రాజా, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, కంచర్ల శ్రీను, బిసి సెల్ నాయకులు రాజు, పోల్లా నరసింహారావు, డి వెంకటరావు, ఆలయ అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవానికి తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ కమిటీ స్పష్టం చేసింది.

## రిమ్స్‌లో అత్యాధునిక లేజర్ సేవలు ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కంటి సంబంధిత వ్యాధుల నివారణకు అత్యాధునిక వైఏజీ లేజర్ మెషీన్‌ను శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. మాణిక్యరావు ముఖ్య అతిథిగా పాల్గొని లేజర్ విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ పేద రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా రూ. లక్షల విలువైన ఈ మెషీన్‌ను ఆప్తాల్మాలజీ విభాగంలో అందు బాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఆప్తాల్మాలజీ విభాగ అధిపతి డిప్యూటీ సూపరింటెండెంట్ మాట్లాడుతూ గతంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ



లేజర్ చికిత్స ఇప్పుడు జీజీహెచ్‌లో ఉచితంగా లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంటి విభాగ వైద్యులు, సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిపిఎస్ అమలులో ఒంగోలుకు ప్రధమస్థానం

### ఇదే స్ఫూర్తితో స్కీంను ముందుకు తీసుకువెళ్లాలి

### బిపిఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌ను వినియోగించుకోని వారిని బ్లాక్ లిస్టులో పెడతాం

### ఎల్‌టిపిలు, టౌన్‌ప్లానింగ్ అధికారుల సమావేశంలో కమిషనర్ వెంకటేశ్వరరావు వెల్లడి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్)అమలులో ఒంగోలు కార్పొరేషన్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తితో పథకాన్ని ఇంకా ముందుకు తీసుకు వెళ్లాలని ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు కోరారు. లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్, టౌన్‌ప్లానింగ్ అధికారులతో శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఒంగోలు కార్పొరేషన్‌లో బిపిఎస్, ఎల్ఎఆర్ఎస్ స్కీం పురోగతిపై ఆయన వారితో చర్చించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బిపిఎస్ పథకం ద్వారా ఇప్పటి వరకు ఒంగోలు కార్పొరేషన్‌కు సుమారు రూ.10కోట్లు ఆదాయం వచ్చిందని, రాష్ట్రంలోనే పథకం అమలులో ఒంగోలు కార్పొరేషన్ ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా కూడా మరో రూ.4కోట్లు కార్పొరేషన్‌కు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈరెండు పథకాలు అమలులో శక్తి వంచన లేకుండా కృషి చేసిన వారందరికి ఆయన అభినందలు తెలిపారు. బిపిఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌ను వినియోగించుకోవడానికి



ముందుకు రాని వారి భవనాలు, అనధికారిక లేఅవుట్లను బ్లాక్‌లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఈవిషయంపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈపథకాల కింద దరఖాస్తు చేసుకునేందుకు ఇంకా గడువు ఉన్నందున, నిర్ణీత గడువులోగా బిపిఎస్, ఎల్‌ఆర్‌ఎస్ స్కీంలను ప్రజలు వినియోగించుకునేలా ఎల్‌టిపిలు, అధికారులు కృషి చేయాలని కోరారు. ఈసమావేశంలో టౌన్‌ప్లానింగ్ సూపర్ వైజర్ రసూల్, పలువురు ఎల్‌టిపిలు పాల్గొన్నారు.




## వికసిత్తు భారత్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలి

### కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలమణి

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఆంధ్ర కేసరివిశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి విశ్వవిద్యాలయ రిజిస్టర్ హరిబాబు ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్‌లో ప్రధానమంత్రి మోడీమంత్రా కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు భాగస్వామ్యులు అయ్యారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ భారతదేశంలోని విద్యార్థిని విద్యార్థులు దేశ చరిత్రను అవగాహన చేసుకోవాలని స్త్రీ సాధికారతను సాధించుకోవాలన్నారు. విద్యార్థులు ప్రొఫెషనల్ స్కూల్స్‌లోను లైఫ్ స్కిల్స్ లోనూ ప్రాధాన్యతను పెంపొందించుకోవాలని, స్ట్రాంగ్ కమ్యూనికేషన్స్ అలవర్చుకోవాలని రియల్ కాన్ఫిడెన్స్ను విద్యార్థులు నేర్చుకోవాలని టైం మేనేజ్మెంట్ వేద కాలం నాటి మ్యాథమెటిక్స్‌ను నేర్చుకోవాలని ఆటలలో వ్యక్తిగత పోటీలు పెంపొం దించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఈ కార్యక్రమా నిర్వహణ యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలకూరపాడు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు


### మంత్రి డాక్టర్ స్వామికి కృతజ్ఞతలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు నుండి ఆలకూరపాడు గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామికి ఆలకూరపాడు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలకూరపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నార్నె మోహన్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి చదువు అవసరం

### ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెంగపల్లి ఎస్సీ కాలనిలో చదువు లేని పెద్దలకు చదువు అవసరమని అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరాలు నేర్చుకోవాలని గ్రామంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువు వలన మనిషి జీవన ప్రమాణం పెరుగుతుందని నిరక్షరాశులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఏపిఎం, పంచాయతీ కార్యదర్శి సిటిజన్స్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిఏలపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం: వినుకొండ రాజారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉద్యోగుల డిఏలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఏపి ప్రభుత్వ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు వినుకొండ రాజారావు అన్నారు. సుదీర్ఘకాలంగా ఆనవాయితీగా వస్తున్న డిఎల చెల్లింపులు, బకాయిలుగా మార్చడం, ఆర్థిక ప్రయోజనాలు వెంటనే అందకుండా చేయడం, మీనమేషాలు లెక్కించడం, ఆయా ప్రభుత్వాలకు కొన్ని ఉద్యోగ సంఘాలు రాజకీయపార్టీల అనుబంధ సంఘాలుగా మారడం వల్లనే, ప్రభుత్వాలకు ఉద్యోగ వ్యవస్థ చులకన అయిందన్నారు. డిఎలపై సుప్రీం కోర్టు తీర్పును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులు విద్యలో రాణించాలి : తహల్దార్



పొదిలి, మేజర్‌న్యూస్: పాఠశాల కళాశాల స్థాయిలో విద్యార్థులు ఉన్నత లక్ష్యంతోనే చదవాలని పొదిలి తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక వీరిశెట్టి విద్యాసంస్థల ఫేర్వెల్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ ఎం. వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన జీవితంలో ఏమి సాధించాలో దానిని ఒక లక్ష్యంగా ఎంచుకోవాలన్నారు. ఆ లక్ష్య సాధనలో మంచి మిత్రులను ఎంచుకోవాలని ఎన్ని అవాంతరాలు ఎదురైనా లక్ష్యాన్ని మరవకూడదని హెచ్చరించారు. ప్రస్తుతం మారుతున్న సమాజంలో సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థులు చెడు దారి పట్టి చెడు వ్యసనాలకు బానిసలయ్యే ప్రమాదం ఉందని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల సూచనలు ఎప్పుడు పెడచెవిన పెట్ట వద్దని హెచ్చరించారు. రేపటి బంగారు భవిష్యత్తు కోసం నేడు విద్యార్థులుగా కష్టపడాల్సిన బాధ్యత తప్పదన్నారు. మంచి మిత్రులు ఎంచుకొని మంచి లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా రావాలంటే విద్యార్థులుగా చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరిశెట్టి విద్యాసంస్థల అధినేత మద్దుల శ్రీనివాసులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. తొ లుత విద్యార్థులు , విద్యార్థినీలు చేసిన నృత్యాలు ఎంతో అలరించాయి.

## ఒంగోలు మైన్స్‌లో అవినీతి కంపు

**మొదటి పేజీ తరువాయి** ఆసిఫ్‌లను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం విజయవాడకు తరలించారు. మైన్స్‌శాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు ఆ శాఖ ఉద్యోగుల్లో కలకలం రేపింది.

**అవినీతి ఆరోపణల్లో ఒంగోలు మైన్స్‌శాఖ.**

ఇటీవల మైన్స్‌కార్యాలయంలో అవినీతి కార్యకలాపాలు ఎక్కువయ్యాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు దాడులు చేస్తుండటతో మైన్స్ అధికారులు, ఉద్యోగులు హడలిపోతున్నారు. గత మూడు రోజుల క్రితం ఓ గ్రానైట్ రాళ్ళు తరలిస్తున్న లారీకి సీనరేజి వసూలు విషయంలో నెలకొన్ని విభేధాల కారణంగా ఓ వ్యాపారి నేరుగా ఒంగోలు మైన్స్ కార్యాలయానికి వచ్చి ఏడి రాజశేఖర్‌తో వాగ్వివాదానికి దిగాడుడ తాను సీనరేజి కట్టినా ఎందుకు తిరిగి ఫైన్ వేశారంటూ నిలదీశాడు. దీంతో మైనింగ్ అధికారులు ఒకవైపు అవినీతికి పాల్పడుతూనే మరోవైపు అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకు అప్పుడప్పుడు దాడుల పేరుతో ఫైన్లు వేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి.అలాగే మైనింగ్ అధికారులు, రవాణాశాఖ అధికారులు ఓవర్ లోడింగ్‌తో వెళుతున్న గ్రానైట్ వాహనాలను ఎలాంటి తనిఖీలు చేయకుండా డబ్బులు వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు మైన్స్, రెవెన్యూ,రవాణా,పోలీసు అధికారులతో సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మైనింగ్‌శాఖ కార్యాలయంలో ఏసిబి సోదాలు నిర్వహించడంతో ఆ శాఖ ఉద్యోగుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి.

**మైన్స్ శాఖపై వరుస అవినీతి ఆరోపణలు..**

ఇటీవల ఒంగోలు మైన్స్ కార్యాలయంలో అవినీతి కార్యకలాపాలు పెరిగాయన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మూడు రోజుల క్రితం సీనరేజి వసూలు విషయంలో ఓ గ్రానైట్ వ్యాపారి మైన్స్ కార్యాలయానికి వచ్చి అధికారులతో తీవ్ర వాగ్వివాదానికి దిగిన ఘటన సంచలనం రేపింది. సీనరేజి చెల్లించినప్పటికీ మళ్లీ ఫైన్ ఎందుకు విధించారంటూ అధికారులను నిలదీశాడు.దీంతో ఒకవైపు అవినీతికి పాల్పడుతూ, మరోవైపు దాడుల పేరుతో ఫైన్లు విధించి తప్పించుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపించాయి. అంతేకాకుండా ఓవర్‌లోడింగ్‌తో వెళ్తున్న గ్రానైట్ వాహనాలపై మైనింగ్, రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేయకుండా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు ఇప్పటికే సీరియస్ అయ్యారు.ఈ నేపథ్యంలో మైన్స్, రెవెన్యూ, రవాణా, పోలీసు శాఖలతో సంయుక్త తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ కాగా, అదే సమయంలో ఏసీబీ దాడులు జరగడం తో మైన్స్‌శాఖ ఉద్యోగుల్లో భయం నెలకొంది.ఒంగోలు మైన్స్ శాఖలో అవినీతి వ్యవహారాలపై ఈ దాడులు ఎక్కడివరకు దారి తీస్తాయో వేచి చూడాల్సిందే.

## ఏపిలో నూతన రైల్వే లైన్ల ఏర్పాటుకు చర్యలేవి

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు.నంద్యాల -యర్రగుంట్ల, జగ్గయ్య పేట-జన్ పహాడ్, ఓబులవారిపల్లె-కృష్ణపట్నం, కోటిపల్లి-నర్సాపూర్, నడికుడి-శ్రీకాళహస్తి, రాయదుర్గ్-తుంకూర్, మరికుప్పం- కుప్పం, మలుగూరు-పాలసముద్రం,మల్కనగిరి-పాండురంగాపురం, ఎర్రుపాలెం-అమరావతి- నంబూరు నూతనలైన్లు నిర్మాణంలో ఉన్నాయని కేంద్రమంత్రి తెలియజేశారు.







# పరిశుభ్ర ఆహారం, వ్యక్తిగత శుభ్రత ఎంతో అవసరం

**రుతుక్రమంలో సమస్యలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**అవగాహన సదస్సులో జేసి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: సరైన అవగాహన కలిగి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా రుతుక్రమ సంబంధిత సమస్యలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి చెప్పారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సింహపురి ఎక్స్ప్రెస్ లిమిటెడ్ ప్రతినిధులు శుక్రవారం ఒంగోలులోని దామచర్ల సక్కుబాయమ్మ డిగ్రీ కాలేజీలో 'మేకింగ్ ది డిఫరెన్స్' చారిటబుల్ ట్రస్ట్‌తో కలిసి 'లజ్జ' పేరుతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రుతుక్రమ సమయంలో శానిటరీ ప్యాడ్స్ వినియోగించాల్సిన తీరు, సంప్రదాయ ప్యాడ్స్ వినియోగించడం వలన పర్యావరణానికి కలిగే నష్టంపై అవగాహన కలిగించేలా ఈ కార్యక్రమాన్ని వహిస్తున్నట్లు ప్రతినిధులు చెప్పారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరికీ సహజమైన రుతుక్రమంపై కిశోరప్రాయం నుంచే బాలికలకు అవగాహన అవసరమన్నారు. శుభ్రమైన ఆహారం తీసుకుంటూ, వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. సామాజిక అడ్డంకులను అధిగమించి రుతుక్రమ సంబంధిత సమస్యలపై స్వేచ్ఛగా చర్చించాలన్నారు. ఈ దిశగా అవగాహన కల్పిస్తున్న సింహపురి ఎక్స్ప్రెస్ లిమిటెడ్, 'మేకింగ్ ది డిఫరెన్స్ 'చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా 650 మంది విద్యార్థినులకు 'రీ యూజబుల్' పర్యావరణ అనుకూల సానిటరీ పాడ్స్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరావు, సింహపురి ఎక్స్ప్రెస్ లిమిటెడ్ ఆపరేషనల్ మేనేజర్ జి.శ్రీనివాసులు, టోల్ మేనేజర్ కె.దీపిక, చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గైక్వాడ్, కళాశాల అధ్యాపకులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రూ అప్ కాదు.. ట్రూ డౌన్ చేశాం

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. కసినపల్లిలో రూ.3.60 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. లో వోల్టేజ్ సమస్యలు లేకుండా, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. జిల్లాలో రూ.650 కోట్ల వ్యయంతో ఆర్డీఎస్ఎస్ పనుల ద్వారా ఫీడర్ లెవల్ బైఫరకేషన్ చేపట్టామని, ఇప్పటికే 65 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఆగస్టు నాటికి జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పనులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించారు. గిద్దలూరు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఆర్టీసీ బస్టాండ్ దగ్గర హాస్పిటల్‌ను ప్రారంభించారు. రాచర్ల మండలం, గౌతవరం అనంపల్లె నుండి గౌతవరం గ్రామం వరకు రూ. 73 లక్షలతో సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. కంభం తురుమెళ్లలో రూ. 50 లక్షలతో నిర్మించిన పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. నర్సిరెడ్డిపల్లెలో కోటి రూపాయల తో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎల్‌కోట గ్రామం నుండి పెద్ద ఓబినేనిపల్లె వరకు రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ట్రూ అప్ ఛార్జీలను 13 పైసలు తగ్గించి ట్రూ డౌన్ అమలు చేశామని మంత్రి గుర్తుచేశారు. వైసీపీ పాలనలో ట్రూ అప్ ఛార్జీల ద్వారా ప్రజలపై రూ.30 వేల కోట్ల భారం మోపారని ఆరోపించారు. అప్పట్లో విద్యుత్ ఉత్పత్తి చేయకుండా బయట నుంచి కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజలపై వేసారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని, భవిష్యత్తులోనూ పెంచబోమని మంత్రి స్పష్టం చేశారు. రానున్న కాలంలో ట్రూ అప్ ఛార్జీలను రూ.1.19 వరకు తగ్గించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం గిద్దలూరులోని 132/33 కెవి సబ్ స్టేషన్‌ను మంత్రి సందర్శించి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో 220 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటుకు రిపోర్ట్ సిద్ధం చేయాలని, లోడ్ పెరగకుండా అవసరమైన చోట కొత్త సబ్ స్టేషన్లకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రానున్న కాలంలో రూ.1.19 వరకు మరింత తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించింది.

**రూ.650 కోట్లతో ఫీడర్ లెవల్ బైఫర్కేషన్ పనులు**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా రూ.650 కోట్లతో ఫీడర్ లెవల్ బైఫర్కేషన్ పనులు జరుగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఇందులో ఇప్పటికే 68 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఆర్డీఎస్ఎస్ పనులు జరిగే ప్రాంతంలో విద్యుత్ అంతరాయాల వల్ల కొంత అసౌకర్యం కలుగుతుందని, పథకం వల్ల కలిగే ఉపయోగాల్ని వివరిస్తూ అధికారులే ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గిద్దలూరు నియోజకవర్గ పరిధిలో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి ఇంకా ఐదు సబ్ స్టేషన్లు అవసరమని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుని ప్రాధాన్యతా క్రమంలో అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కాపురం, కనిగిరి ప్రాంతాల్లో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న గ్యాస్ ప్లాంట్ వంటి సంస్థను గిద్దలూరు ప్రాంతంలోనూ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అడిగిన రెవెన్యూ డివిజన్ పై కూడా సీఎం సానుకూలంగా స్పందించారని మంత్రి వివరించారు. గిద్దలూరు నియోజకవర్గంలోనే రూ.90కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయన్నారు. ఇందులో రూ.70 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. ఆర్డీఎస్ఎస్ నిధులతో పనులను త్వరితగతిన పూర్తి చేస్తే, కేంద్ర ప్రభుత్వాన్ని మరిన్ని నిధులు కోరే అవకాశం ఉంటుందని, అధికారులు ఆ దిశగా పనులను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలవుతున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకునే లబ్ధిదారులకు రూ.78 వేల ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు పూర్తి ఉచితంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజబాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం పెదపులివర్రు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని రేపల్లె విద్యుత్ శాఖ డీఈ శ్యామ సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం గం 8 ల నుండి మధ్యాహ్నం గం 2:00 ల వరకు పెదపులివర్రు సబ్ స్టేషన్ నందు గల 11కేవీ పెదపులివరు ఎక్స్ప్రెస్ ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా తూర్పు పాలెం,ఓలేరు, గొరిగపూడి,కోళ్ల పాలెం మరియు పెద్దపులివర్రు గ్రామ పరిధిలో విద్యుత్తు సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు.విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## ఉపాధి పెండింగ్ పనులు పూర్తిచేయాలి: ఎంపీడీఓ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన పనులను పూర్తిచేసి అందుకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రతిపాదనలు నమోదుచేయాలని ఎంపీడీఓ యల్.బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం సాంకేతిక, క్షేత్రస్థాయి సహాయకులతో ఏపీఓ సుబ్బారావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపీడిఓ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పథకం కింద గ్రామాల్లో చేపట్టిన పనులను పూర్తిచేసి అందుకు సంబంధించిన బిల్లులు ప్రతిపాదనలు పంపించాలని లేనిపక్షంలో ఉపాధిహామీ పథకం జీరాంజీ పథకంగా మార్చినందున పనులు, బిల్లులు రద్దు చేయబడుతున్నట్లు సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఏపీఓ సుబ్బారావు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త రిక్షా బండ్లు, డస్ట్ బిన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్:కూటమి ప్రభుత్వం సహకారంతో చీరాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం చీరాల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పి-ఫోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బర్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎం. ఎం కొండయ్య యాదవ్ పాల్గొని చీరాల మండలంలోని 14 పంచాయతీల పారిశుద్ధ్య కార్మి




కులకు చెత్త సేకరణ రిక్షాలు, డస్ట్ బిన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యా ణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏపీఅభి వృద్ధి సంక్షేమ పథంలో ముందుకు దూసుకు పోతుందని అన్నారు. ఒక్క చీరాల నియోజక వర్గంలోనే కూటమి ప్రభుత్వం సహకారంతో 160 కోట్ల కీ పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, చీరాల నియోజక వర్గాన్ని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపడమై నా లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో శ్రీమతి వై.విజయ,ఎమ్మార్వో గోపీకృష్ణ, డిఎల్డిఓ పద్మావతి మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కౌన్సిలర్ జగదీష్, తేలప్రోలు నాగేశ్వరరావు, గుమ్మ వెంకటేష్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, టీడీపీ సీనియర్ నాయకులు మల్లి రామకృష్ణ, గుంటూరు మాధవరావు, అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ఆశ్రమ హాస్టల్‌కు 20 సీలింగ్ ఫ్యాన్లు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల హాస్టల్‌కు బాపట్ల సేవా సేతు కార్యక్రమం ద్వారా 20 సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి. సింగయ్య పాఠశాలకు అవసరమైన ఫ్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా బి. సింగయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆకాంక్షించిన విధంగా విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల అభివృద్ధి అధికారి యం. రాజేష్, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, వెలుగు ప్రాజెక్ట్ అసిస్టెంట్లు, ప్రాజెక్ట్ మేనేజర్లు అంజిబాబు, సురేష్, సీసీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజలకు నిరంతరం విద్యుత్తును అందించాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 132/33 కేవీ విద్యుత్ కార్యాలయాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజబాబు సబ్ స్టేషన్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో మంత్రి వివరాలు తెలుసుకున్నారు ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాన్స్ ఫార్మర్‌లు, మరమ్మతులు చేయాలని అభివృద్ధికి సంబంధించిన ఏ విషయం అయినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలి అని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో యస్సి ట్రాన్స్ కో బి.రాజ గోపాల్ నాయుడు, ఎగ్జికటివ్ ఇంజనీర్లు ఎస్.కె.అమీన్, కిషోర్ కుమార్, కె.సత్య ప్రసాద్, క్రిష్ణ రెడ్డి, ఏడి ఎం.రవిశంకర్, ఏఈ సురేష్ కుమార్, డి.సుబ్రమణ్యం, విద్యుత్ శాఖ అధికారులు, పట్టణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని శంకర్ నారాయణపురం రెవెన్యూ గ్రామానికి సంబంధించి రీ సర్వే జరిపినటువంటి భూములకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అద్దంకి రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న చేతుల మీదగా



రైతులకు శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. మొత్తం 146 పట్టాదారు పాసుపుస్తకాలకు వందమంది రైతులకు ఆర్డిఓ చేతుల మీదగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ శంకర్ నారాయణపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో పట్టాదార్ పాస్ పుస్తకాలు రానటువంటి, సమస్య ఉన్నటువంటి పొలాలకు తిరిగి రీ సర్వే పారదర్శకంగా జరిపి త్వరలో వారికి కూడా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ బివి రమణారావు, రెవిన్యూ రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ ప్రశాంత్, మండల సర్వేయర్ మహేష్, చెన్న కృష్ణయ్య, సర్పంచి మందా శాంసన్, ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ కొప్పుల బాలకోటయ్య, నాయకులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, వీర నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు పరిశీలించిన డిఎల్‌డిఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చింతపూడు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డంపింగ్ యార్డును శుక్రవారం డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు.ఈసందర్భంగా చెత్తసంపద కేంద్రాన్ని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులో తీసుకువచ్చి తడి, పొడి, ప్రమాదకర చెత్తను వేర్వేరుగా హరిత రాయబారులచే వేయించాలని అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో నీటి ట్యాంకుల వద్ద రహదారుల వెంబడి పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టాలని



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. డివిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ వీఎల్ఎస్ఐపై రెండు రోజుల వర్క్‌షాప్

వేటపాలెం, మేజర్‌న్యూస్; స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో డిజిటల్ వీఎల్ఎస్ఐ డిజైన్ ఫ్లో ఆర్‌టిఎల్ డిజైన్, మోడల్‌సిమ్ సిములేషన్, సింథసిస్ మరియు ఎఫ్‌పీజీఏ ఇంప్లిమెంటేషన్ అంశాలపై రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు,



కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ . కె. జగదీశ్‌బాబు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా సవితా యూని వర్సిటీ, చెన్నైకి చెందిన ప్రొఫెసర్ పి. ముత్తు కుమార్ హాజర య్యారని ఈఈఈ విభాగాధిపతి ఎస్.వీ.డి. అనిల్‌కుమార్ తెలిపారు. వర్క్‌షా ప్‌లో భాగంగా విద్యార్థులకు డిజిటల్ వీఎల్ఎస్ ఐపై అవగాహన కల్పించడంతో పాటు డిజైన్ ఫ్లో, ఆర్‌టిఎల్ డిజైన్, మోడల్‌సిమ్ సిము లేష న్, సింథసిస్ మరియు ఎఫ్‌పీజీఏ ఇంప్లిమెంటేషన్‌పై ప్రయోగా త్మక శిక్షణ అందించనున్నట్లు వివరించారు. సి. సుబ్బా రావు (డైరెక్టర్ అక్రిడిటేషన్స్), వనమా దొర నాగ సాయినాథ్ (డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్), ఈఈ ఈ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో ఇంటి పన్ను వసూలు చేయాలి: ఎంపిడివో

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపాటి వారపాలెం సచివాలయం నందు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న హౌస్ టాక్స్ కలెక్షన్, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షర – ఆంధ్ర సర్వే



నిర్వహణను, చెత్త సంపద తయారీ – షెడ్‌ను ఎంపీడీఓ పి.అజిత సందర్శించడం జరిగినది సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్ను వసూలు పూర్తి స్థాయిలో చేయాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## హోల్‌సేల్ వ్యాపారుల దోపిడీని అరికట్టాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: హోల్సేల్ వ్యాపారస్తుల నిలువు దోపిడీ వల్ల సామాన్య ప్రజలు ఆర్థి కంగా నష్టపోతున్నారని వెంటనే అధికారులు హోల్సేల్ గోడౌన్లపై తనిఖీలు చేసి ధూమపాన ప్రియులకు న్యాయం చేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు శుక్రవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని సిగరెట్స్ బ్లాక్ చేసి అధిక లాభాలు పొందుతున్నారని ఒక్క గోల్డ్ ఫిల్టర్ ప్యాకెట్ పై ఎంఆర్పి రేటు కంటే 30 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నార ని,ఈ దోపిడిని అరికట్టవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఇకనైనా అధికారులు స్పందించి సిగరెట్స్ రేట్లు ఎమ్మార్పీ రేట్లకు విక్రయిం చేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు తెలిపారు.




## సాయిబాబా వార్షికోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు పంచాయతీ కె.రాజుపాలెం జాతీయ రహదారి ప్రక్కనే వేంచేసి యున్న శ్రీ సాయి బాబా ఆలయంలో 24వ వార్షి కోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు, మానుగుంట అభిమానులు పాల్గొని బాబా ఆశీర్వాదాలు పొందారు. వచ్చిన భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ వేడుక పండుగ వాతావరణం నెలకొంది.



## మంచినీటి యంత్రాన్ని ప్రారంభోత్సవం చేసిన ఎం ఈ ఓ

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలంలోని కోలలపూడి ఏఏ ప్రాథమిక పాఠశాలలో ఎఫర్ట్ సంస్థ సహకారంతో రక్షిత మంచినీటి యంత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి ఎం సి హెచ్ వస్త్రం నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని వస్త్రం నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రారంభ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎంఈవోని కలిసిన పాఠశాల కమిటీ సభ్యులు

పర్చూరు మేజర్ న్యూస్: పర్చూరు జడ్పీ హెచ్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మోదుగుల నాగిరెడ్డి. పాఠశాల కమిటీ అధ్యక్షులు కృష్ణంశెట్టి రామకోటేశ్వరరావు బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి డి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల. ఇటీవల జడ్పీ పి హెచ్ హై స్కూల్ స్కూల్ ఆవరణలో నిర్మించిన. అదనపు తరగతుల గదులను . ప్రభుత్వానికి అప్పగించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోదుగుల నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో. పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు, కార్యదర్శి కాస అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎస్ఐగా ఉన్నం వేమన బాధ్యతలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం రూరల్ ఎస్సైగా ఉన్నం వేమన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎస్సైగా పనిచేసిన ఎస్సై అంక మ్మరావును జిల్లా ఎస్పీ కార్యాలయానికి రిపోర్ట్ చేశారు. నూతన రూరల్ ఎస్సై వేమన గతంలో పొదిలి ఎస్సైగా పనిచేశారు.






# పర్యాటకంతో యువతకు ఉపాధి, ఉద్యోగాలు

## పాకాల బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

## పర్యాటకం, పోర్టుతో జిల్లా మరింతగా అభివృద్ధి

## బీచ్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి

సూర్యప్రతినిధి, మార్కాపురం

పర్యాటకం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఏపీ టూరిజం, మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పాకాలలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్ పోస్టర్‌ను శుక్రవారం నాడు గిద్దలూరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో ఇప్పటికే చీరాల, సూర్యలంక బీచ్‌ల తరహాలో పాకాల బీచ్‌ను కూడా అభివృద్ధి చేస్తే వెనుకబడిన ప్రకాశం జిల్లా మరింత ముందుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో టూరిజం రంగం అతిపెద్ద ఉపాధి కల్పించే రంగంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. టూరిజం ద్వారా లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాకాల బీచ్‌ను ముందుగా స్థానికులే ప్రోత్సహించాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ప్రజలు పాకాల బీచ్ ఫెస్టివల్ జరిగే రెండు రోజులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో ఎంజాయ్ చేయాలని కోరారు. చీరాల, సూర్యలంక బీచ్‌ల పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం సుమారు 1100 రూములు పర్యాటకులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదే విధంగా పాకాల బీచ్‌ను కూడా అభివృద్ధి చేసి పర్యాటకులకు అనుకూలంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు స్థానికుల సహకారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. పాకాల బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, టూరిజం శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దామచర్ల హయాంలోనే 'సంకువానిగుంట అభివృద్ధి'

## రూ. 2కోట్లతో బ్రిడ్జి పనులు పూర్తి

## కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిరాల విజయ్‌కుమార్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే సంకువాని గుంట గ్రామం అభివృద్ధి చెందిందని కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిరాల విజయ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయనను కలిసిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2014 19 లోను 2025 నుండి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హయాంలోనే సంకువాని గుంట లో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. 2025 బి26 సంవత్సరంలో బీటీ రోడ్ తో పాటు ఒక కోటి 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి పనులు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పూర్తి చేశారన్నారు. గతంలో పాలకులు ఎవరూ కూడా సంక్వాని గుంట వైపే చూడలేదని ప్రస్తుత ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఛాలెంజ్‌గా తీసుకొని ఎస్సీ కాలనీ అయినప్పటికీ 20 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. గ్రామస్తుల పోరాటంలో భాగంగా 2011-12లో ఆర్అండ్‌బి రోడ్ నుండి ప్రభుత్వం 59 లక్షలతో శంకువాణిగుంటకు జరిగింది. ఇటీవల గ్రామ సభ జరిగినప్పుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కలిసి గ్రామానికి బ్రిడ్జి ఏర్పాటు అవసరమని విన్నవించుకోగా స్పందించిన ఎమ్మెల్యే ఒక కోటి 80 లక్షలతో బ్రిడ్జి నిర్మించడంతో పాటు 1.4 కిలోమీటర్ల రోడ్డు బీటీ రోడ్ వేయడం జరిగింది. ఇటీవల పీఎం ఆవాస్ యోజన క్రింద పది లక్షల రూపాయలతో డ్రైనేజీ ఏర్పాటు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు.

# పాలుట్లగూడెంలో 'సౌర' కాంతులు

## దశాబ్దాల చీకటిని తరిమికొట్టిన కూటమి ప్రభుత్వం - ఎరిక్షన్‌బాబు కృషితో 3 కోట్ల అఫ్ గ్రిడ్ సోలార్ ప్రాజెక్టు ప్రారంభం

## 611 గిరిజన కుటుంబాల ఇళ్లలో సౌర వెలుగులు - మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు ఉగ్ర, అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. నల్లమల అటవీ ప్రాంతంలోని మారుమూల గిరిజనగూడెం 'పాలుట్ల' చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. బ్రిటిష్ కాలం నాటి నుండి కనీస విద్యుత్ సౌకర్యం లేక చీకటిలో మగ్గుతున్న గిరిజన బిడ్డల జీవితాల్లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆశల దీపం వెలిగించారు. ఆయన ప్రత్యేక కృషితో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన 'అఫ్ గ్రిడ్ సోలార్ హోమ్ లైటింగ్ సిస్టమ్'ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి విద్యుత్ అందించడమే మా లక్ష్యం అని పాలుట్ల లాంటి ప్రాంతాల్లో గ్రిడ్ విద్యుత్ లైన్లు వేయడం సాంకేతికంగా అటవీ నిబంధనల పరంగా సవాలుతో కూడుకున్న పని అయిన కానీ గిరిజనుల కష్టాలు చూసి వెనకడుగు వేయకుండా ఈ అఫ్ గ్రిడ్ సోలార్ వ్యవస్థను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టామని, ఇది కేవలం బల్బులు వెలగడం మాత్రమే కాదు.. ఈ వెలుగులతో గిరిజన విద్యార్థుల భవిష్యత్తు మారాలని,రాత్రి వేళల్లో అడవి జంతువుల భయం లేకుండా వీధి దీపాల వెలుగులో ప్రజలు స్వేచ్ఛగా తిరగాలని,రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గూడెంలోనూ ఇలాంటి మౌలిక వసతులు కల్పిస్తాం అని ఆయన అన్నారు. ఎరిక్షన్ బాబు లాంటి సమర్థవంతమైన నాయకుడు ఉండటం యర్రగొండపాలెం ప్రజల అదృష్టం అని మంత్రి కొనియాడారు. దశాబ్దాల చీకటిని తరిమికొట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని,ఎరిక్షన్ బాబు పట్టుబట్టి నిధులు మంజూరు చేయించడంతోనే ఈ అద్భుతం సాధ్యమైందని ప్రశంసించారు. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఉండటం వల్ల గ్రిడ్ విద్యుత్ రావడం కష్టమైన తరుణంలో సోలార్ టెక్నాలజీతో ప్రతి ఇంటిని వెలిగించడం గొప్ప విషయం.ఎరిక్షన్ బాబు తన నియోజకవర్గ ప్రజల కోసం పడుతున్న తపన చూస్తుంటే ముచ్చటేస్తోంది. గిరిజన బిడ్డలు ఇకపై కిరోసిన్ దీపాలతో చదువుకోవాల్సిన అవసరం లేదు అని అన్నారు.గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఓట్ల కోసం గిరిజనులను వాడుకున్నాయే తప్ప, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆలోచించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలలో మారుమూల గుండెల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది.పాలుట్ల ప్రాజెక్ట్ ఒక ఆరంభం మాత్రమే రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ఇక్కడి గూడాలకు అందుతాయి అని స్పష్టం చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ గా ఎరిక్షన్ బాబు చేసిన కృషి ఫలించింది. అటవీ శాఖ అనుమతులు, నిధుల మంజూరు విషయంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ ప్రాజెక్టును పూర్తి చేయించారు. 611 కుటుంబాలకు శాశ్వత సౌర విద్యుత్ సౌకర్యం కల్పించడం చిన్న విషయం కాదు. ఇది ఒక చారిత్రాత్మక విజయం అని ప్రశంసించారు.

### ప్రజల కళ్లలో ఆనందమే నా అసలైన విజయం: గూడూరి ఎరిక్షన్‌బాబు

ఈ కార్యక్రమ ముగింపులో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ పాలుట్ల గిరిజనుల కష్టాలు నేను కళ్లారా చూశాను. కిరోసిన్ దీపాల మధ్య వారు పడుతున్న ఇబ్బందులు నన్ను కలచివేసేవి.వారికి ఇచ్చిన మాట ప్రకారం 611 కుటుంబాల ఇళ్లలో సౌర విద్యుత్ ద్వారా వెలుగులు నింపడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తోంది. ప్రాజెక్ట్ కోసం సహకరించిన ముఖ్య మంత్రి చంద్రబాబుకి, మంత్రి గొట్టిపాటి రవికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. ఇది కేవలం ఆరంభం మాత్రమే. పాలుట్ల ప్రజలకు విద్యుత్ తో పాటు మెరుగైన వైద్యం,రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించే వరకు నేను విశ్రమించను.ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా సంకల్పం అని గూడూరి ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగలరెడ్డి, పోట్ల గోవిందు, శ్రీనివాస రెడ్డి, మాబు భాషా, వలయరాజు యాదవ్,శనగ నారాయణ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరాడిన వారే భవిష్యత్తు నాయకులు

## ఏలూరి సాంబశివరావుపై లోకేష్ ప్రశంసల వర్షం

## వైసీపీ దమనకాండలోనూ వెనకడుగు వేయలేదని కితాబు

## అసెంబ్లీలో చంద్రబాబును కాపాడిన ఏలూరి పోరాట పటిమ

## ఏలూరి వంటి నేతలే తెలుగుదేశానికి అసలైన బలం

## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్

సూర్యప్రతినిధి, ఒంగోలు

పార్టీ కష్టకాలంలో వెనకడుగు వేయకుండా పోరాడిన నాయకత్వమే తెలుగుదేశం పార్టీకి అసలైన బలమని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చూపిన ధైర్యం, నిబద్ధత, పోరాట పటిమను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సంభాషణ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. యువ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పోరాట పంథాపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ప్రశంసల జల్లు కురిపించారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర ఒత్తిళ్లు, దమనకాండ ఎదురైనా వెనకడుగు వేయకుండా తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డ నేతగా ఏలూరి సాంబశివరావు నిలిచారని నారా లోకేష్ వ్యాఖ్యానించారు. అధికార బలంతో ప్రత్యర్థులను భయపెట్టే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ప్రజల తరఫున నిలబడి పోరాడిన నాయకత్వానికి ఇది నిదర్శనమని అన్నారు. పార్టీ బలహీనంగా ఉన్న రోజుల్లోనూ నియోజకవర్గంలో కార్యకర్తలకు ధైర్యం నింపుతూ, తెలుగుదేశం జెండాను నిలబెట్టిన తీరు ప్రశంసనీయమని లోకేష్ కొనియాడారు. ఇలాంటి నాయకులే కష్టకాలంలో పార్టీకి ఊపిరిపోస్తారని తెలిపారు.

### అసెంబ్లీలో ధైర్య పరీక్ష

ఈ సందర్భంగా అసెంబ్లీలో చోటుచేసుకున్న కీలక ఘట్టాన్ని లోకేష్ గుర్తు చేశారు. వైసీపీ మూకలు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై దాడికి ప్రయత్నించిన సమయంలో, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో



పాటు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఆదిరెడ్డి భవాని ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా చంద్రబాబు వద్దకు చేరారని తెలిపారు. చంద్రబాబు దగ్గరకు రావాలంటే మా మీదుగా వెళ్లాలి అన్నట్టుగా వారు నిలబడ్డ తీరు వారి పోరాట పటిమకు నిదర్శనమని లోకేష్ వ్యాఖ్యానించారు. అది కేవలం ఆవేశం కాదని, పార్టీ అధినేత పట్ల వారి అచంచలమైన విధేయతకు, తెలుగుదేశం విలువలకు ప్రతీకగా నిలిచిన ఘట్టమని అన్నారు.

### ఇలాంటి నాయకత్వమే పార్టీకి బలం

యువ ఎమ్మెల్యే అయినప్పటికీ రాజకీయ పరిపక్వత, స్పష్టమైన వైఖరి, పార్టీ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న నేతగా ఏలూరి సాంబశివరావు నిలిచారని లోకేష్ ప్రశంసించారు. కష్టకాలంలో పార్టీని నిలబెట్టిన వారే భవిష్యత్తుకు దిశానిర్దేశకులవుతారని స్పష్టం చేశారు.

### కార్యకర్తలకు స్ఫూర్తి..

ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఆదిరెడ్డి భవాని చూపిన పోరాట స్ఫూర్తిని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని లోకేష్ పిలుపునిచ్చారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయని తెలుగుదేశం సైనికులే పార్టీని గెలుపు దిశగా నడిపిస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. యువ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పోరాటానికి అగ్రనేతల నుంచి వచ్చిన ఈ గుర్తింపు, రానున్న రాజకీయ పరిణామాల్లో ఆయన పాత్ర మరింత కీలకంగా మారనుందన్న సంకేతంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. యువ ఎమ్మెల్యే సాంబశివరావు పోరాటానికి అగ్రనేతల నుంచి వచ్చిన ఈ గుర్తింపు, రానున్న రాజకీయ పరిణామాల్లో ఆయన పాత్ర మరింత కీలకంగా మారనుందన్న సంకేతంగా కనిపిస్తోంది.

# బాపట్ల బాల సదనంలో ఎమ్మెల్యే వేగేశన ఆకస్మిక తనిఖీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని బాల సదనాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సదనంలోని వసతులను, రికార్డులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజన సదుపాయాలు, తాగునీరు మరియు గదుల పరిశుభ్రతను ఎమ్మెల్యే గారు క్షుణ్ణంగా పరిశీలించారు. బాల సదనంలోని పిల్లలతో ఆయన సరదాగా గడిపారు. వారికి అందుతున్న విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని పిల్లలకు భరోసా ఇచ్చారు. సదనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పారిశుధ్యం విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పిల్లల భద్రత, ఆరోగ్యం పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరుపేద పిల్లలకు అండగా ఉండి, వారికి మెరుగైన భవిష్యత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, బాల సదనాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక నాయకులు, అధికారులు మరియు సదనపు సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుపేద మహిళలకు బియ్యం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కర్లపాలెంలోని ఒక నిరుపేద మహిళకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. దాతలు,సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్యక్ర మంలో మోహిద్దీన్ బేగ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష,షేక్ ఇబ్రహీం,బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే సమ్మెను జయప్రదం చేయండి: డి శ్రీనివాసులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక సంఘాల జాతీయ సమ్మెలో గిద్దలూరు పట్టణంలోని భావన, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయం నందు భవనిర్మాణ కార్మిక సంఘం ఫిబ్రవరి 12 సమ్మె వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భవ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి.శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల పైగా అవుతున్న ఇప్పటికి భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు ప్రారంభించలేదని అన్నారు. భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరించకపోవడంతో చాలామంది కార్మికులు సంక్షేమ పథకాల దూరమవుతున్నారని అన్నారు. పెయింటర్ సంఘం నాయకులు జె.యోహాన్, బి.శేఖర్, ఏ.రఫాయల్ పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఓపెన్ డే కార్యక్రమాన్ని శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు డిగ్రీ కాలేజీలోని సదుపాయాల గురించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్.సుధారాణి వివరించారు. ఆమె మాట్లాడుతూ కళాశాలలో ఉన్నా ఆధునిక సౌకర్యాలను, అనుభవం కలిగిన అధ్యాపకుల గురించి, జిమ్, సైన్స్ లాబరేటరీల గురించి వివరించి,ప్రభుత్వం కల్పిస్తున్న ఉపకార వేతనాలు, పోటీ పరీక్షల శిక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ




బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా తిరుపతిలో మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల దగ్గర్నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరుతూ ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేసి ,దాడి చేసినందుకు నిరసనగా బాపట్ల పట్టణంలో సూర్యలంక రోడ్లో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన దిగారు, మోహన్ బాబు,మంచు విష్ణు ఫోటోలను దగ్ధం చేయటం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు టి కృష్ణమోహన్ ,కె శరత్ బాబు మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్ వినోద్ లపై నమోదు చేసిన కౌంటర్ కేసులను పోలీసులు ఎత్తివేయాలని, నిందితుడు మోహన్ బాబు ఆయన కుమారుడు మంచు విష్ణులను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన రూ 26 కోట్లను తక్షణం విద్యార్థుల కుటుంబాలకు చెల్లించాలని, ప్రధాన నిందితులు మోహన్ బాబు, మంచు విష్ణులతోపాటు ఘటనలో ఉన్న బౌన్సర్లు, ఇతర దోషులను అరెస్టు చేసి జైలుకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వారా జిల్లా కార్యదర్శి టి సుభాషిణి ఎస్ఎఫ్ఐ నాయకులు కావ్య శ్రీ, ప్రశంస, యజ్ఞశ్రీ సాయితేజ, కీర్తన ,బ్లేస్సి, మస్తాన్ బి, దివ్య తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె



రేపల్లె, మేజర్‌న్యూస్: మోడీ కార్పొరేట్ విధానాలును తిప్పికొట్టాలని కార్మిక,రైతు సంఘాలు ఉమ్మడి పిలుపు రేపల్లె సిఐటియు కార్యాలయంలో జరిగిన సిఐటియు, ఏఐటియుసి, ఏఐఎఫ్ టియు (న్యూ),రైతు కూలీ సంఘం కార్మికసంఘాల ఉమ్మడి సమావేశంలో సిఐటియు నాయకులు సిహెచ్.మణిలాల్,రైతు కూలీ సంఘం నాయకులు ఏం.శోభారాణి, ఏఐటియుసి నాయకులు కోన. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులను బానిసలుగా మార్చే విధంగా కేంద్రప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చినా 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఫిబ్రవరి12వ తేదీ జరిగే దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో కార్మికవర్గం అందరూ పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు, ప్రమాదకర లేబర్ కోడ్స్ అమలువల్ల సమ్మె హక్కు,యూనియన్ రిజిస్ట్రేషన్ హక్కు,8 గంలు పని హక్కు కోల్పోయి 12గంటలకి పని గంటలు పెంపు,కార్మికుడు పర్మినెంట్ కాకుండా ఎప్పటికీ ఒప్పంద కార్మికుడుగానే మిగిలిపోయిన ప్రమాదం వల్ల ఉద్యోగభద్రత ఉండదు,మహిళలుతో రాత్రిపూట పనిచేయించటం లాంటి ప్రమాదకర లేబర్ కోడ్లుకి వ్యతిరేకంగా కార్మికవర్గం అందరూ ఐక్యంగా కదలిరావాలన్నారు. నల్లచట్టాలు రద్దు చేస్తామని మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేస్తుంది. సిఐటియు, ఏఐటియుసి, ఏఐఎఫ్ టియు (న్యూ) సంఘాలు నాయకులు ఎస్.వాణి, ఏం.ఈశ్వర రావు,పి.బిక్షాలు,శ్రీను, యు.రామ కృష్ణ,కె. ఆశీర్వాదం,సిహెచ్ ప్రకాష్,డి. ఆగస్టిన్,పి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 22న జరిగే చేనేత గర్జన జయప్రదం చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్త చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాలు, వస్త్ర ఉత్పత్తి, విక్రయ దారుల సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 22న మంగళగిరిలో నిర్వహించ తలపెట్టిన చేనేత గర్జన కార్యక్రమంలో చేనేతలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు మర్రివాడ వెంకట్రావు, మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీ లు పిలుపునిచ్చారు. చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈ నెల 22న మంగళగిరిలో నిర్వహిస్తున్న ఛలో మంగళగిరి చేనేత గర్జన ను విజయవంతం చేయాలని కోరుతూ పాత రేపల్లె తాలూకాలో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా రేపల్లె రూరల్ మండలం పేటేరు గ్రామంలోని కళ్యాణ మండపం నందు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథ కం ద్వారా రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని, నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని రెండు సంవ త్సరాలు గడుస్తున్నా అమలకు నోచుకోలే దని వారు ఆరోపించారు. చేనేత సంఘాల నాయకులు కౌతరపు సీతారా మయ్య, పట్టెం శ్రీనివాసరావు, కోటేశ్వర రావు, పడవల సత్యనారాయణ, గోలి వీర్రాజు, రామ కృష్ణ, నాగరాజు, జె. పార్వతి, ఎన్. సుజాత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ప్యాడ్స్ న్ పేట ఎన్టీఆర్ నగర్ (జగనన్న కాలనీ) మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద స్థానికుల కోరిక మేరకు సిమెంట్ బల్లలు రోటరీ క్లబ్ బాపట్ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూప్యాడ్స్ న్ పేట ఎన్టీఆర్ నగర్ (జగనన్న కాలనీ) కాలనీలో నివాసులు వృద్ధ వయసు వారు సాయంకాల సమయంలో కాసేపు సేద తీరుటకు సిమెంట్ బల్లలు కావాలని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి దృష్టికి తీసుకొచ్చిన మీదట అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయటం జరిగింది. ఇక్కడ ప్రజలు వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని, అలాగే రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఎప్పుడు సేవ చేయడంలో ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ రోటరీ సభ్యులు ఎం సుధీర్ కుమార్, ఎస్ రమేష్ బాబు, కె. ఉపేంద్ర గుప్త, జిట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించాలి: కార్యదర్శి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సకాలంలో గ్రామ ప్రజలు తమ ఇంటి పున్నులు చెల్లించినట్లైతే ఆ నిధులతో మన గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటంలో నిధులు ఉపయోగపడతాయని బావాజీ పాలెం పంచాయితీ సర్పంచ్ నజీర్ అహ్మద్ మరియు కార్యదర్శి రహీమ తుల్లా కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ సకాలంలో మీ యొక్క ఇంటి పన్ను ఈనెల 15వ తేదీ లోపు నూరు శాతం చెల్లించినట్లయితే ఆ నిధులతో గ్రామంలో రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, మరియు వ్యాధులు రాకుండా బ్లీచింగ్ ఇతర పారిశుద్ధ్య పనులు చేపట్టి మన గ్రామాన్ని స్వర్ణ గ్రామముగా చేసుకోవచ్చు అన్నారు. అందుచేత సకాలంలో ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు తెలిపారు. ఇప్పుడు నూతనంగా ఆన్లైన్ ద్వారా ఇంటి పన్ను చెల్లించి వెంటనే రశీదు పొందవచ్చు అన్నారు. అంతేకాక మీ ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను రెండుగా విడదీసి ఆ రెండు డబ్బాలలో ఉంచి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు. మరియు స్వామి మిత్వయు ఎఫ్ ఎస్ సర్వే ఇతర ప్రభుత్వ పథకాల సర్వేలకు గ్రామ ప్రజలు సహకరించాలని వారు కోరారు.




## మహిళలు పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలి

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో గత నాలుగు రోజులు. నుండి స్వయం. సహాయక సంఘాల మహిళలకు విజన్ బిల్డింగ్ శిక్షణ. కార్యక్రమానికి. శుక్రవారం డిఆర్‌డిఎ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్. బి సింగయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా సింగయ్య మాట్లాడుతూ ప్రతి మహిళా కూడా ఉన్నతంగా జీవించేందుకు కలలు కని నెరవేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. అలాగే ప్రతి ఇంటి నుంచి ఒక మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలని, దీనికి గాను ప్రభుత్వం మహిళల ను ఆర్థికంగా ఎదగడానికి చాలా తోడ్పా డు అందిస్తున్నారని అన్నారు ప్రతి మహిళా కూడా ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త పథకం ద్వారా ఆర్థికంగా బాగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి పి.యమ్ పి సునీత, ఎపియమ్ రామకృష్ణ, సీసీ లు. శ్రీనివాసమూర్తి ,విజయకుమార్, నరసింహారావు, అకౌంటెంట్ బి. ఝాన్సీ మండలంలోని అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రహదారులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: నేడు మండలంలోని చందోలు గ్రామంలోని నూతన రహదారికి శంకుస్థాపన మరియు పిట్టలవానిపాలెం గ్రామంలోని నూతన రహదారికి రోడ్లు నిర్మాణం కు శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు పాల్గొంటారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా బాపట్ల నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలోనూ రోడ్లు నూతనంగా నిర్మిస్తామంటూ గ్రామాలలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే పథకాలను కూడా ప్రతి ఒక్కరికి అందే విధంగా చేస్తామని అన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# శ్రీ క్షీర భావనారాయణస్వామి పునర్నిర్మాణంలో మాజీ ఎమ్మెల్యే కోన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఆరాధ్యదైవం శ్రీ క్షీర భావనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణం లో భక్తులతో కలిసి పాలీ భాగస్తులు మవడం పూర్వజన్మ సుకృతం అని మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కోన చాంబర్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భావదేవుని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి అభివృద్ధికి సహకరించిన సభ్యులకు కమిటీ లెక్కల వివరాలను తెలియపరిచింది. ఈ సందర్భంగా భావదేవుని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కె సత్యనారాయణ మన మధ్య లేకపోయినప్పటికీ అభివృద్ధికి సహకరించి దాతలు ఇచ్చిన నగదు, బంగారం, వెండి వివరాలను మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మీడియాకు తెలియజేశారు. అలాగే ఆలయ అభివృద్ధికి పున ప్రతిష్ఠ, కార్యక్రమంకు చేసిన ఖర్చు



వివరాలను కమిటీ సభ్యుల సమక్షంలో మీడియా కు వెల్లడించారు. అలాగే భావదేవుని ఆలయ నిర్మాణం 1427 సంవత్సరాల క్రితం చోళ రాజుల కాలంలో జరిగినట్లు పురావస్తు శాఖ శాసనాలపై లెక్కించిన విధానాలు ఆధారంగా ఆలయ నిర్మాణ చరిత్రను తెలుసుకొనవచ్చునన్నారు. అలాగే నాటి కాలంలో భావదేవుని కి కొద్దిమంది దాతలు ఇచ్చినటువంటి భూములు ఆదాయ వనరులు లేకపోవడంతో ప్రతి దినము భావదేవునికి నైవేద్యం కూడా సమర్పించలేని దుస్థితి నెలకొందడం విచారకరమన్నారు. అటువంటి పరిస్థితులలో భావదేవునికి భక్తులపై ఆధారపడే దుస్థితి లేకుండా, ఆయన ఆస్తులను ఆధునికరించి ఆదాయమును సమకూర్చించే అవకాశం కమిటీకి దక్కడం పూర్వజన్మ సుకృతమైన అని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అభిప్రాయ పడ్డారు. భావ దేవుని కింద ఉన్న రామానుజ కూటమి పూర్వ ఆదాయము నెలకు 27,000 గా ఉండేది, నేడు ఎండోమెంట్ కు చెందిన భాగంగా ఆస్తులపై నెలకు రెండు లక్షల పైబిలుకు ఆదాయం రావడం వలన భావదేవునికి ప్రతిదిన పూజ కార్యక్రమాల ఖర్చులు కోసం దాతలపై ఆధారపడే దుస్థితి తొలగిపోయి ఒదని కోన వెల్లడించారు. కార్యక్రమంలో చేజర్ల నారాయణరెడ్డి, శ్రీనివాస రావు, గురువులు, భరద్వాజ్ పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కొత్తగా నిర్మించనున్న డ్రైనేజీ పనులకు మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ ,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ శంకుస్థాపన చేశారు .ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణంతో వార్డులో మురుగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు అచ్చుల రవి, టిడిపి సీనియర్ నాయకులు చిరంజీవి,క్లస్టర్ ఇంచార్జీ షేక్ రహ్మాన్, వార్డు అధ్యక్షులు వెన్న శ్రీనివాసులు రెడ్డి,నీలిశెట్టి అంజినాయుడు ,పచ్చవ శేఖర్, సద్గురు మూర్తి, రామ సుబ్బారెడ్డి, ఏనుగు శ్రీనివాసులు,మూలె శ్రీను, పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, జక్రయ్య,పెన్నా వెంకటేశ్వర్లు,చిలికచర్ల రాంబాబు, మల్లెల వెంకట రెడ్డి,గౌడ్, వేముల దత్తు, కోటపాటి రమణ, తోకల తిరుపతి రావు, ముక్కు శ్రీహరి రెడ్డి,చిలకపాటి బ్రహ్మం, షేక్ ఖాజా, చింతలపూడి తిరుపాలు, నాగ పాతూరు, షేక్ నిజాముద్దీన్, నరేష్ ముత్యాల, డానియేల్ పాల్గొన్నారు.



## చెత్తను తరలించే నూతన రిక్షాలు ప్రారంభం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యని తొలగించి స్వచ్ఛమైన శుభ్రతను పాటిస్తూ స్వచ్ఛమైన సుచి శుభ్రతను చేసుకోవాలన్న కృషి గ్రామ ప్రజలు పాటించిన నాడే మన పరిసర ప్రాంతాలు మెరుగుపడతాయని నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం పంచాయితీకి వచ్చిన చెత్తను తరలించే నూతన రిక్షాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు తడి, పొడి చెత్తను గ్రామంలో ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా పంచాయతీ కార్మికులు మీ వీధిలోకి వచ్చినప్పుడు చెత్తను వారికి అందించాలన్నారు. అప్పుడే గ్రామ పరిసర ప్రాంతాలు పరి శుభ్రంగా ఉండి ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంతేగాక మీ యొక్క ఇంటి పన్ను సకాలం లో ఈనెల 15వ తేదీ లోపు చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.



## రైతులు విశిష్ట ఫార్మర్ నమోదు సంఖ్య నమోదు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతులందరూ తప్పనిసరిగా విశిష్ట నమోదు సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు అన్నారు. శుక్రవారం మండలములోని కళ్లిఫలంలో ఈ పంట నమోదు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పెట్టుబడి సాయం రాయితీపై పనిముట్లు, పంటల భీమా, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులపై రాయితీ కావాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులు స్వయంగా ఈ పంట నమోదు చేసుకునే వెసులబాటు ప్రభుత్వం కల్పించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వి ఏ ఏ సౌందర్య సాయి, రైతులు పాల్గొన్నారు.

## పట్టణంలో విద్యుత్తు మరమ్మతులు

రేపల్లె, మేజర్‌న్యూస్: నేడు 11కేవీ రేపల్లె టౌన్ 4 వ ఫీడర్ నందు విద్యుత్ లైన్లు అత్యవసర మరమ్మత్తులు కారణంగా రేపల్లె పట్టణంలో ఏకలవ్య బొమ్మ ఏరియా, ఎనిమిదవ వార్డు, వక్కపొడి రాజు ఏరియా, పల్స్ హాస్పటల్ నుండి గద్దం కృష్ణ ఇంటి వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాసరి శ్యామ్ సుధాకర్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఏపీఎస్ ఆర్టీసీ డిపో గ్యారేజీలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పిసికేశవరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికులు ఆర్టీసీ డిపో ప్రాంగణంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కనిగిరి డిపో నందు గత 10 సంవత్సరాల నుండి అవుట్ సోర్సింగ్ కార్మికులను( స్వీపింగ్, మాపింగ్, వాషింగ్ ) అక్రమంగా తొలగించడం వలన వారి కుటుంబాలు వీధిన పడ్డాయని డిపో అధికారులు, టెండర్ వేసిన కాంట్రాక్టర్ తో కాకుండా బినామీ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై అనేక యేండ్లుగా పనిచేస్తున్న కార్మికుల పొట్ట కొట్టారన్నారు. గత నాలుగు నెలల నుండి ఈ సమస్యను పరిష్కారం చెయ్యడంలో అధికారులు తగిన శ్రద్ధ పెట్టడం లేదన్నారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్యారేజ్ తొలగించిన అవుట్ సోర్సింగ్ కార్మికులను పని లోకి తీసుకోవాలని పనిలోకి తీసుకోకపోతే పోరాటం ఉదృతం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కనిగిరి మండల కన్వీనర్ పి నరేంద్ర, అవుట్ సోర్సింగ్ కార్మికులు దేవదాసు, అడివయ్య, గురవయ్య, వేణుగోపాల్, ప్రసాద్, చెన్నారెడ్డి, ఇశ్రాయేల్, రామయ్య, శాంతకుమారి, సాలమ్మా, శైలజ, అచ్చమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## దోమల సమస్యను పరిష్కరించాలి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని 33 వార్డుల్లో దోమల సమస్య అధికంగా ఉందని.. మున్సిపల్ అధికారులు వెంటనే దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని దళిత బహుజన పార్టీ అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశాడు. సందర్భంగా శుక్రవారం చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి.. అనంతరం కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ పట్టణంలో చాలా చోట్ల డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని.. దీని కారణంగా మురుగు నిలిచిపోవడంతో దోమల తీవ్రత కూడా పెరిగిందన్నారు. ముఖ్యంగా పడమర వైపు ఉన్న వార్డులలో ప్రజలు రోడ్లపై నిలబడే పరిస్థితి కూడా లేదని ఆయన ఆరోపించారు. రాత్రి వేళలో దోమల నివారణకు పాగింగ్, క్రిమి సంహారహ రసాయన డ్రైనేజీలో వేసి దోమల నివారణకు కృషి చేయాల ని కోరారు. కార్యక్రమంలో భాష, అల్తాఫ్, రహము తుల్లా, బుడే, శ్రీనివాసరావు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## శక్తి టీం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పి ఎండి మోయిన్‌లిలి సూచనలతో చీరాల సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో రామ్ నగర్ ఎస్సీ కాలనీ మొదటి వార్డు మరియు 300 కాలనీల్లో ప్రజలకు శక్తి టీం కానిస్టేబుల్ సుబ్బారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం, బాల్య వివాహాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, మరియు చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా, తల్లిదండ్రులు తమ పిల్లలు ఏమి చేస్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు, చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారా అనే విషయాలను నిరంతరం గమనించాలని సూచించారు. ప్రేమ పేరుతో కూడా పాఠశాల స్థాయిలోనే పిల్లలు తప్పుదారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని, అందుకే వారి సెల్ ఫోన్లు, పుస్తకాల సంచులు అప్పుడప్పుడు పరిశీలించాలని తల్లిదండ్రులకు శక్తి టీం సూచించింది. అదే విధంగా, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శక్తి టీం సభ్యుల సూచనలను శ్రద్ధగా విన్నారు.



## పాఠశాలను తనిఖీ చేసిన విద్యాసాగర్

మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామంలోని ఎం.పీ.పీ పాఠశాల క్వారీ గుంటలు పాఠశాలను సమగ్ర శిక్ష జిల్లా ఏ.ఎల్.ఎస్ కోఆర్డినేటర్ వి. సత్యసాగర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను చతుర్విధ ప్రక్రియల ద్వారా పరీక్షించారు. పాఠశాలకు సంబంధించిన వివిధ రిజిస్టర్లు, అపార్ నంబర్ల నమోదు పురోగతి, వలస వెళ్లే కుటుంబాల వివరాలపై చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, భోజన నాణ్యతను స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనం తరం పాఠశాలలో అమలవుతున్న 75 రోజుల జి.ఎఫ్. ఎల్.ఎన్ కార్యక్రమం పురోగతిని పర్యవేక్షించారు. అమలు, బోధనలో కిట్ల వినియోగం, ప్రేరణ రిజిస్ట్రేషన్ల పురోగతి, గ్రాంట్ల వినియోగం తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులు జి. అనురాధ తో సమీక్ష నిర్వహిం చారు. హాస్టళ్ల ప్రతిపాదనలు, అలాగే రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాల నుంచి పాఠశాలకు హాజరవుతున్న విద్యా ర్థుల కోసం రవాణా భత్యం ప్రతిపాదనలు సమర్పణపై మండల సాంకేతిక సిబ్బంది తో చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఎమ్‌టీ రామారావు, రమేష్ మండల సాంకేతిక సిబ్బంది వాసు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నగదు అందజేత



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయితీ అలా గాయపాలెం ఎస్సీ కాలనీలో ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో రావినూతల లక్ష్మమ్మ,రావినూతల బేబీ ప్రసన్న ఇద్దరికీ కాళ్లు పూర్తిగా దెబ్బ తినడంతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరావు ఆదేశాల మేరకు లింగసముద్రం మండలం వీఆర్ కోట గ్రామానికి చెందిన పాటిబండ్ల మాల్యాద్రి నాయుడు కరేడు టిడిపి నా యకుల ఆధ్వర్యంలో ఆ కుటుంబాలకు శుక్రవారం నగదు అందజేశారు. కుటుంబ సభ్యులు టిడిపి పార్టీకి రుణ పడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదామ్, కోమట్ల వెంకట రామిరెడ్డి,గుమ్మడి శ్రీనివాసులురెడ్డి, కోమట్ల శ్రీనివాసులు రెడ్డి, పెల్లేటి వెంకటరామిరెడ్డి, వాయిల శీను, వాయిల వెంకటేశ్వర్లు, పాదాల నాగిరెడ్డి, పాదాల గోపి, పాదాల కోటేశ్వరావు, గుమ్మడి సుధాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా క్విస్ ఫెస్ట్ - 2026 ప్రారంభం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో క్విస్ ఫెస్ట్ - 2026 శుక్రవారం ఘనంగా ప్రారంభమైందని క్విస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియజేశారు. క్విస్ ఫెస్ట్ - 2026కి ఈ ఏడాది స్పందన అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా వాళ్లు తెలియజేశారు. ఈ ఏడాది క్విస్ ఫెస్ట్‌కి వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 1200 మంది విద్యార్థులు టెక్నికల్, స్పోర్ట్స్, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చినట్లు వెల్లడించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇస్రో ఐపీఆర్ సీ యూనిట్ మాజీ డైరెక్టర్ బదరీ నారాయణ మూర్తి, స్పెషల్ గెస్ట్‌గా బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ కృపా కిరణ్ రెడ్డి సారెళ్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా బదరీ నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ పరుగులు పెడుతోందని, దానికి తగ్గట్లుగా అందరూ అప్ డేట్ అవ్వాలని విద్యార్థులకు సూచించారు. క్విస్ విద్యాసంస్థల్లో టెక్నికల్ ఎక్స్ పోని సందర్శించిన ఆయన విద్యార్థుల ప్రాజెక్ట్‌లు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం మాట్లాడిన బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ కృపా కిరణ్ రెడ్డి సారెళ్ల ప్రకాశం జిల్లా నుంచి ఎంతోమంది అద్భుతమైన విద్యావంతులు వచ్చారని క్విస్ విద్యాసంస్థల నుంచి అద్భుతమైన ఇంజనీర్లు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిడమానూరి గాయత్రి దేవి మాట్లాడుతూ క్విస్ వరుసగా మూడో ఏడాది క్విస్‌ఫెస్ట్‌ని నిర్వహిస్తోందని అన్నారు. ఈసారి టెక్నికల్‌కి, ప్రాజెక్ట్స్ ఎక్స్ పోకి ప్రాధాన్యతను ఇస్తూ నాలుగు రోజులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రం జరిగిన డీజే నైట్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆడిపాడి చిందులేశారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి.సుబ్బారావు పాల్గొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ సమీర్ కుమార్ కన్వీనర్‌గా, డాక్టర్ లక్ష్మీ వర ప్రసాద్, డాక్టర్ అరుణ్ నంబి కో - కన్వీనర్లుగా వ్యవహరించారు.



## పౌష్టికాహార ప్రయోజనాల గురించి వివోఏలకు శిక్షణ

పంగులూరు,మేజర్‌న్యూస్:పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని పంగులూరు మండల ఏపీఎం కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పంగులూరులోని వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘం లోని ఆరోగ్య ఉపకమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ పౌష్టికాహారం చేతులు శుభ్రపరుచుకోవటం, మొదలైన అంశాలపై మాట్లాడారు. పోషకాహారం ఆరోగ్యం అయోడిన్ లోపం వలన వచ్చే అనారోగ్యం గురించి తెలిపారు. చిరుధాన్యాల వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఆహార పదార్థాల్లో పోషకాలు నాణ్యత పెంచడానికి చిట్కాలు, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ గురించి, చిన్నపిల్లల్లో నులిపురుగులు నివారణ గురించి, చేతులు శుభ్రపరచుకోవడం గురించి ఆరోగ్య ఉప కమిటీ సభ్యులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిసిలు చాట్ల సాల్మన్, చంద్రశేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు మండలంలోని ముప్పవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ పి .ఆంజనేయులు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ముప్పవరంలో ఉన్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర 33 కేవి కొత్త లైన్ టవర్స్ పై పని జరుగుతున్నదనీ, అందువలన ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని ముప్పవరం,బైట మంజులూరు , భగవాన్ రాజుపాలెం, కొండమూరు గ్రామాలకు, వ్యవసాయ దారులకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని ఆంజనేయులు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## జరిమానాల సూచిక బోర్డు ఏర్పాటు




కొమరోలు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద శుక్రవారం ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో జరిమానాల సూచిక పట్టిక ఏర్పాటు చేశారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వాహన యజమానులకు హెచ్చరికగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో సూచిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందులో మైనర్లకు వాహనాలు ఇస్తే జరిమాన విధించడంతోపాటు వాహన యజమానికి జైలు శిక్ష పడుతుంది అని తెలిపారు. అలానే మద్యం తాగి వాహనం నడిపితే భారీ జరిమానా జైలు శిక్ష పడుతుందని హెల్మెట్ లేకపోవడం, కారు డ్రైవర్ సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం ట్రిబుల్ రైడింగ్ తదితర అంశాలపై విధించే జరిమానా వివరాలు తెలియచేస్తూ సూచిక పట్టిక ఏర్పాటు చేశారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు జరిమానా తప్పదని ఎస్ఐ నాగరాజు వాహనదారులను హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు శక్తి యాప్‌ను ఉపయోగించుకోవాలి : ఎస్సై

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగు ఆఫీస్ నందు శుక్రవారం శక్తి యాప్‌పై హనుమంతునిపాడు మండల ఎస్సై కె.మాధవరావు అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు కొండంత రక్షణగా ఉంటుందని అన్నారు. మండల వీవోఏలకు నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఎం ఎం.లక్ష్మీనారాయణ, సీసీలు తిలకమ్మ, సునీత, దానియేలు వీవోఏలు, మహిళా పోలీస్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## భారత అండర్-19 క్రికెట్ జట్టుకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు అభినందనలు




బాపట్ల మేజర్‌న్యూస్: ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో అద్భుత విజయాన్ని సాధించి, ప్రపంచ క్రికెట్ వేదికపై భారత కీర్తిపతాకాన్ని ఎగుర వేసిన యువ భారత జట్టును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు హృదయపూర్వకముగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ భారత యువ క్రికెట్ జట్టు అజేయంగా నిలిచి ప్రపంచకప్ కైవసం చేసుకోవడం దేశానికే గర్వకారణం. మన కుర్రాళ్ళు చూపిన పట్టుదల, క్రమశిక్షణ, ప్రతిభ ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా ఒత్తిడిలో కూడా నిలకడగా ఆడి విజయాన్ని సాధించడం అభినందనీయం భవిష్యత్తులో ఈ యువ క్రీడాకారులు భారత సీనియర్ జట్టులో కూడా స్థానం సంపాదించి,మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కోవిలంపాడులో పర్యటించిన స్పెషలాఫీసర్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బంది ప్రభుత్వం చేపట్టిన ఉమ్మడి కుటుంబ సర్వే, ఇంటి పన్ను వసూలు, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, అక్షర ఆంధ్ర తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో పూర్తిచేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కోవిలంపాడు సచివాలయంను సందర్శించి పంచాయతీ పరిధిలో చేపడుతున్న సర్వేల వివరాల పురోగతి సమీక్షించారు. అనంతరం సచివాలయం ఆవరణలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్యసేవలను పరిశీలించి ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేలా తగిన జాగ్రత్తలు సూచించి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం జాతీయ రహదారి ప్రక్కన ఉన్న డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారం నిల్వలను పరిశీలించి వెంటనే శుభ్రం చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.




## కార్మికనగర్ కూల్చివేత నిందితులపై కేసులు నమోదు చేయాలి

### బాధితులను పరామర్శించిన సిపిఎం బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్:కార్మికనగర్ కూల్చివేతకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి, బాధితులకు పునరావాసం కల్పించాలని సిపిఎం డిమాండ్ చేసింది. కార్మికనగర్‌లో పేదల ఇళ్లను జేసీబీలతో కూల్చివేసిన ఘటనపై సిపిఎం ఒంగోలు నగర కమిటీ బృందం శుక్రవారం సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించింది. దౌర్జన్యానికి పాల్పడిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టుచేయాలని, బాధితులకు తక్షణ పురావాసం, ఆహారం, తాగునీరు, నిత్యావసర సరుకులు అందించాలని సిపిఎం డిమాండ్ చేసింది. పార్టీ నగరకార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నాయకులు తంబి శ్రీనివాసులు, ఎస్టీ హుస్సేన్ ఆధ్వర్యంలో బృందం ప్రాంతాన్ని పరిశీలించింది. సుమారు 60మంది నిరుపేదలు గత పదేళ్లుగా నివసిస్తున్న ఇళ్లను సుమారు 150మంది రౌడీమూకలు మూడు జేసీబీలతో మంగళవారం సాయంత్రం పూర్తిగా నేలమట్టం చేసినట్లు బాధితులు తెలిపారని నాయకులు తెలిపారు. పేదల ఇళ్లను కూల్చివేసిన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తక్షణ పురావాసం కల్పించాలని, అర్హులైన పేదలకు చట్టబద్ధ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి: సిపిఐ



బాపట్ల మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని ఎటువంటి మార్పులు చేయకుండా పాత పద్ధతిలోనే అమలు చేయాలని 200 రోజుల పని దినాలను కల్పించాలని,రోజుకి 700 రూపాయల వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతిపత్రంను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజుకు సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు లు ఇవ్వడం జరిగింది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## సమ్మె నోటీసు అందజేసిన ఆశా వర్కర్లు

లింగసముద్రం, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతా ఉంది. ఈ సమ్మెలో లింగసముద్రం మండలంలోని ఆశా వర్కర్లందరూ పాల్గొంటారని శుక్రవారం ఆషా డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్‌కి సమ్మె నోటీస్ అందజేశారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని,సెలవులు మంజూరు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకులు కాటా రవణమ్మ, శ్రీలక్ష్మి, సిఐటియు మండల కో కన్వీనర్ ఎస్ కే అలీషా డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఎం సుభాన్, కొప్పోలు నారాయణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను విధించడం వల్ల కార్మికులు వీధిలో పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ డిమాండ్లు పరిష్కారం కాకపోతే ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికులు స్వచ్ఛందంగా సమ్మె చేసి నిరసన వ్యక్తం చేస్తారని వాళ్ళు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ ఎస్ కే ఆలీషా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా లీడర్లు, కాటా రవణమ్మ, శ్రీలక్ష్మి,డి.మాధవి, చిరుతోటి కోటమ్మ,అనూష, సుల్తాన్, బి.మహాలక్ష్మిదేవి, పూర్ణిమ,తదితరులు పాల్గొన్నారు.

## భూముల వివరాలు సరి చేసుకోండి:తహసిల్దార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి మండలంలో రీ సర్వే పూర్తి అయి పట్టాదారు పాసుపుస్తకములు ప్రభుత్వం వారి నుండి రావలసి ఉన్న మంచికలపాడు, ఎర్రగుడిపాడు, పులికొండ మరియు మైలవరం గ్రామాల పరిధిలో గల రైతులు ఆన్లైన్ నందు ఉన్న వివరాలను సరి చూసుకుని భూముల వివరములు తప్పుగా నమోదైన, పట్టాదారు మరణించి ఉన్న, పట్టాదారు పాసుపుస్తకాలలో జాయింట్ ఖాతా లు కానీ, రైతుల పేర్లు కానీ తండ్రి/ భర్త పేర్లు తప్పుగా నమోదై ఉన్నగానీ, పట్టాదారు పాసుపుస్తకాలలో రైతు ఫోటో బదులు వేరొకరి ఫోటో ఉండుట కానీ మరియు రైతుల యొక్క ఆధార్ నెంబర్ / మొబైల్ నెంబర్ కానీ లేకుండా ఉండుట లేక తప్పుగా నమోదై ఉన్నట్లయితే సంబంధిత రైతులు గ్రామ సచివాలయములోని గ్రామ రెవిన్యూ అధికారిని గానీ విలేజ్ సర్వేయర్ ను గానీ సంప్రదించి 24వ తేదిలోపు పట్టాదారు పాసుపుస్తకములను సరి చేయించుకోవలసినదిగా తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య ఒక ప్రకటనలో కోరారు.

## సరైన ధ్రువపత్రాల లేకపోతే జరిమానా తప్పదు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకపోతే జరిమానాలు తప్పవని ఏఎమ్‌విఐ జస్వంత్ అన్నారు. అద్దంకి దర్శి రోడ్‌లో వాహనాలను ఏఎంవిఐ పరిశీలించారు. సరైన ధ్రువపత్రాల లేని వాహనాలను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ఎప్పటికప్పుడు రోడ్‌టాక్స్ ఇన్సూరెన్స్‌ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఫోర్సులో ఉంచుకోవాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేనియెడల మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమాణాలు విధిస్తామని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన డిఎస్పి



ఉలవపాడు, మేజర్ న్యూస్: మండలంలోని వీరేపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రత, మహిళలపై జరిగే నేరాలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కందుకూరు డిఎస్పీ బాల సుబ్రమణ్యం విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎస్ఐ సుబ్బారావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యా ప్రమాణాలను పెంచాలని ఎంఈఓ షేక్ కాలేషా వలి కోరారు. ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి 100 రోజుల ప్రణాళికలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న సోషల్ స్టడీస్ స్టడీ అవర్‌ను పరిశీలించారు. ఈ సమయంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు స్టడీ అవర్‌కు హాజరైయ్యారు. యం.ఈ.ఓ పలువురు విద్యార్థులను ప్రశ్నించి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. పాఠశాల హెచ్ఎం లోకసాని మాధవి లతతో కలిసి స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి పదవ తరగతి విద్యార్థులు రాసిన స్లిప్ టెస్ట్ పేపర్లను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాల గురించి ఆరా తీశారు. టెన్త్ విద్యార్థులు 100% పాస్ అయ్యేలా కృషిచేయాలని, వెనుకబడిన విద్యార్థుల లో ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సీజనల్ హాస్టల్స్ కు పంపి చదివించే విషయం గురించి వివరించారు.ఆడ పిల్లలకు కేజీబీవీ పాఠశాలలో, మగ పిల్లలకు ఏపీ గురుకుల పాఠశాల దర్శి నందు సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయడానికి జిల్లా విద్యాశాఖఅధికారి ఆలోచనచేస్తున్నట్లు తెలిపారు.



## డ్రగ్స్ వద్దు బ్రో :ఎస్ఐ

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్:స్థానిక నటరాజ్ సెంటర్లో మాదక ద్రవ్యాల ప్రమాదం గురించి ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంచేందుకు చేపట్టిన కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరమణయ్య. పోలీసుల ఆధ్వర్యంలో యువత భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కుటుంబం. సమాజం కోసం డ్రగ్స్‌కు నో చెప్పాలని ఎస్ఐ వెంకటరమణయ్య పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలన దిశగా పోలీసులు కట్టిదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ప్రసంగించారు. అదేవిధంగా పోలీస్ శాఖ అందిస్తున్న శక్తి యాప్ సేవలను ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం. చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

లింగసముద్రం,మేజర్‌న్యూస్:వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి సామాజికవేత్త మాలకొండారెడ్డి వినియోగదారుల హక్కుల పై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని కావలి లోక్ అదాలత్‌సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మొగిలిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.మాలకొండరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ చూసినా తూకాల్లో తేడాలు ధరల్లో వ్యత్యాసం కల్తీల జోరు జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పౌరసంస్థలు ఈ చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించాలని కోరినారు కొనుగోలుదారుడు ప్రతి వస్తువును కొనుగోలు చేసేటప్పుడు కచ్చితంగా రసీదులు తీసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన వస్తువు నాణ్యత లేకపోయినా నష్టం జరిగిన వెంటనే జిల్లా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందాలని కోరారు. వినియోగదారుడు వస్తువు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తీసుకోవడం ద్వారా ప్రభుత్వానికి పన్నుల ద్వారా ఆదాయం వస్తుందని అలాగే అవినీతిని నియంత్రించవచ్చునని తద్వారా వినియోగదారుడు రక్షణ పొందుతాడని తెలిపారు. ప్రభుత్వఅధికారులు ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వినియోగదారులకు రక్షణగా నిలవాలని కోరినారుఈ కార్యక్రమానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.సాంబయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చేర్పులు మార్పులు తొలగింపులు నిరంతర ప్రక్రియ



దర్శి, మేజర్‌న్యూస్: ఓటర్ల మార్పులు చేర్పులు తొలగింపులు నిరంతర ప్రక్రియను దర్శి ఈఆర్ఓ జాన్సన్ తెలిపారు. రాజకీయ పార్టీలతో తాసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం సమావేశం నిర్వహించారు. దర్శి నియోజక వర్గ స్థాయిలో దర్శి ఈ.ఆర్.ఓ యస్.జాన్సన్ అధ్యక్షతన నియోజకవర్గస్థాయిలో మీటింగ్ నిర్వహించారు. టీడీపీ పార్టీ తరుపున యం. వెంకటేశ్వర్లు, ఐ.ఎన్.సి తరుపున పోలేసు, వైస్సార్సీపీ తరుపున ఇ.శ్రీనివాసులరెడ్డి, దర్శి తహశిల్దారు యమ్.శ్రావణ్ కుమార్ ముండ్లమూరు డిప్యూటీ తహసీల్దార్ ఫణింద్ర, దొనకొండ ఆర్ఐ రామారావు, దర్శి ఎన్నికల డిప్యూటీ తహశిల్దారు టి.దేవప్రసాద్, ఎలక్షన్ ఎస్.ఎ. టీవీయం ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు. సమావేశములో ఓటర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులు నిరంతర ప్రక్రియ అయి వున్నాదని, ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రానికి ఒక బి.ఎల్.ఓని నియమించామని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్‌లను నియామకం జాబితాను సమర్పించవలనని, ఏమైన సలహాలు, అభ్యంతరములు వున్న యెడల తెలియజేయమని ఈ.ఆర్.ఓ తెలియచేశారు.

## ఆదర్శ గ్రామాల నిర్మాణానికి కృషిచేయాలి: ఎపియం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వెలుగు సిబ్బంది, గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు,డ్వాక్రా మహిళలు సమన్వయంతో గ్రామాలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషిచేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు చేయాలని వెలుగు ఎపియం యం.లక్ష్మీనారాయణ సూచించారు.శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో విజన్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రామ అభివృద్ధి ప్రణాళికపై మూడవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎపియం మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్యం, విద్య, పచ్చదనం, పరిశుభ్రత, నీటివనరుల కల్పన,ఇతర మౌళిక వసతులు గురించి గ్రామాల్లో గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు, పొదుపు మహిళలు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి రాబోవు అయిదు సంవత్సరాలలో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదర్శ గ్రామాలకు అవసరమైన మౌళిక వసతులు గురించి వివరించి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విఓఎలు, పొదుపు మహిళలు కృషిచేయాలని వెలుగు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపియం లక్ష్మీనారాయణ, వెలుగు సిసిలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, సిబ్బంది, విఓఎలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



## ఉపాధి పెండింగ్ పనులు పూర్తిచేయాలి: ఎంపీడీఓ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన పనులను పూర్తిచేసి అందుకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రతిపాదనలు నమోదుచేయాలని ఎంపీడీఓ యల్.బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం సాంకేతిక, క్షేత్రస్థాయి సహాయకులతో ఏపీఓ సుబ్బారావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపీడిఓ మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పథకం కింద గ్రామాల్లో చేపట్టిన పనులను పూర్తిచేసి అందుకు సంబంధించిన బిల్లులు ప్రతిపాదనలు పంపించాలని లేనిపక్షంలో ఉపాధిహామీ పథకం జీరాంజీ పథకంగా మార్పినందున పనులు, బిల్లులు రద్దు చేయబడుతున్నట్లు సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఏపీఓ సుబ్బారావు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలోని ఆర్.ఎల్.పురం విద్యుత్ సబ్ స్టేషన్‌లో గల 11కెవి ఆర్ ఎల్.పురం లైన్‌లో నూతన విద్యుత్ లైన్ వేయుచున్నారు కనుక 11కెవి ఆర్ ఎల్.పురం ఫీడర్ లో ఉన్న అనగా ఆర్ఎల్.పురం (కంబంపాడు) గృహ, పరిశ్రమల వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 17.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని చీమకుర్తి, విద్యుత్ శాఖ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.,